




# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 20, పేజీలు - 08

మంగళవారం, జూన్ 24, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati







## వ్యవసాయం దండగ కాదు..

# పండగ అనేలా ప్రభుత్వ చర్యలు

### - క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్న తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సుదీర్ఘంగా సాగిన క్యాబినెట్ సమావేశం పలు కీలక విధానపరమైన నిర్ణయాలను ఆమోదించింది. నాలుగు గంటలకు పైగా జరిగిన ఈ భేటీలో కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్ విచారణ, స్థానిక సంస్థల ఎన్నికలు, నూతన విద్యా సంవత్సరం ప్రారంభం, క్రీడా విధానం వంటి పలు కీలక అంశాలపై సమగ్ర చర్చ జరిగింది. ఈ నిర్ణయాలు రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి, పారదర్శక పాలనకు దోహదపడతాయని ప్రభుత్వం ఆశిస్తోంది.

**హైదరాబాద్ అభివృద్ధికి ఊతం..**

క్యాబినెట్ సమావేశంలో ఆమోదం పొందిన ముఖ్య నిర్ణయాలలో ఒకటి రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం అలైన్‌మెంట్‌కు ఆమోదం తెలపడం. ఇది హైదరాబాద్ నగరం చుట్టూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారంగా, నగరానికి నలువైపులా ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధికి ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టు నగరాన్ని మరింత సమర్థవంతంగా అనుసంధానిస్తుంది. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖపై మంత్రివర్గంలో సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రివర్గ ఆమోదం ఉందా, లేదా అనే అంశంతో పాటు పూర్తి వివరాలను ఈ నెల జూలై 30వ తేదీలోగా కమిషన్‌కు సమర్పించాలని క్యాబినెట్ తీర్మానించింది. కమిషన్‌కు మినిట్స్‌తో కూడిన సమగ్ర నివేదికను అందించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇది ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై పూర్తి పారదర్శకతను తీసుకురావడానికి,

3లో..

## మావోయిస్టులకు

# అమిత్ షా మాస్ వార్నింగ్

### - వర్షా కాలంలోనూ నిద్ర పోనివ్వమని ప్రకటన



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** 2026 మార్చి 31 నాటికి భారత దేశాన్ని నక్సల్స్ రహిత దేశంగా తీర్చిదిద్దుతామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. మావోయిస్టులకు ఇకపై విశ్రాంతి ఉండదని వర్షా కాలంలో కూడా వారిపై కార్యకలాపాలను ముమ్మరం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రకటన దేశంలో నక్సలిజంపై ప్రభుత్వ పోరాటంలో నూతన దశను సూచిస్తోంది. ప్రతి సంవత్సరం వర్షాకాలం ప్రారంభం కాగానే మావోయిస్టులు అటవీ ప్రాంతాల్లోని

3లో..

## గాంధీ భవన్ ముందు గొర్రెల మందతో నిరసన

### - మంత్రివర్గంలో స్థానం కల్పించాలని డిమాండ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అసెంబ్లీ ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యాదవ సంఘం నేతలు వినూత్నంగా నిరసన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం గాంధీ భవన్ ముందు

2లో..

## స్థానిక ఎన్నికలపై తీర్పు రిజర్వ్

### - నిర్వహణకు మరో 60 రోజులు గడువు కావాలన్న ప్రభుత్వం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే జరిగే అవకాశాలు కనిపించడం లేదు. ఈ అంశంపై కోర్టులో జరిగిన వాదనల్లో తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు మరో అరవై రోజుల సమయం కావాలని కోరింది. వాదనల్లో ప్రభుత్వం ఎన్ని రోజుల్లో ఎన్నికలు నిర్వహిస్తారో చెప్పాలని ధర్మాసనం ప్రశ్నించింది. దానికి అరవై రోజుల గడువు కోరింది. గతంలో జరిగిన విచారణల్లో గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం చెప్పింది.

2లో..

## కంచ గచ్చిబౌలి భూములపై విచారణ వాయిదా

### - మూడు వారాల పాటు విచారణను వాయిదా వేసిన సీజే ధర్మాసనం



2లో..

## మంచి ప్రభుత్వమే కానీ మెతక కాదు

### - మరో 20 ఏళ్లు కూటమి ప్రభుత్వమే



**అమరావతి (ప్రశ్న న్యూస్)** కూటమి ఐక్యత చెడకొట్టే పరిస్థితి లో నేను లేను 15 నుంచి 20 ఏళ్ళు ఉండే కూటమి ఇది అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. కూటమి పాలన ఏడాది అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. 2019 నుంచి 2024 వరకు విధ్వంస పాలన సాగిందని గుర్తు చేశారు. 2014 నుంచి అభివృద్ధి కోరుకుంటున్నామన్నారు. కష్టాలను ఎదుర్కొని

2లో..

# ఊహించిన దాని కంటే ఎక్కువగానే సంక్షేమ పథకాలు




### - తొలి అడుగు కార్యక్రమంలో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

- అమరావతిలో కూటమి ప్రభుత్వ కార్యక్రమం సుపరిపాలనలో తొలి అడుగు
- స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047 లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడి
- గత వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని విమర్శ

అన్నీ చేసేశామని చెప్పట్లేదని ఊహించిన దాని కంటే ఎక్కువగానే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఏపీలో అమలు చేశామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. "సుపరిపాలనలో తొలి అడుగు" పేరిట ఏడాది పాలనపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వైఎస్ జగన్ మూడు ముక్కలాటతో ఏపీకి రాజధాని లేకుండా చేశారన్నారు. నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారని వైసీపీ ప్రభుత్వ విధానాలతో పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయిందని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో స్వర్ణాంధ్ర విజన్- 2047ను లక్ష్యంగా పెట్టుకున్నామని డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి ఎలా ఉంటుందో చూపించామన్నారు.



**అమరావతి (ప్రశ్న న్యూస్)** డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలో ఉంటే రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందో ఏడాది కాలంలోనే చేసి చూపించామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అమరావతిలో కూటమి ప్రభుత్వం 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఊహించిన దానికంటే ఎక్కువగానే పనులు చేశామని, స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన అనుభవంతో, ప్రతిసారీ సమర్థవంతమైన, సుపరిపాలన

2లో..

## రైతు భరోసా సంబరాలు చేసుకుందాం

### - డిప్యూటీ సీఎం భట్టి పిలుపు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి నిరూపించుకుంది. రైతు భరోసా పథకం కింద కేవలం 9

2లో..

# 2018 ఎన్నికల నుంచే ఫోన్ ట్యాపింగ్

### - సిట్ కు ఆధారాలు లభ్యం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఫోన్ ట్యాపింగ్ కేసులో మరికొన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2018 ఎన్నికల వేళ ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినట్లు సిట్‌కు ఆధారాలు లభించాయి. ప్రణీత్‌రావు నుంచి టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావుకు ట్యాపింగ్ సమాచారం వెళ్లినట్లు తెలిసింది. ఫోన్ ట్యాపింగ్ ద్వారానే 2018 ఎన్నికల్లో శేరిలింగంపల్లి నుంచి టీడీపీ తరఫున పోటీ చేసిన భవ్య ఆనంద్ ప్రసాద్ డబ్బులు సీజ్ చేసినట్లు సమాచారం. ప్యారడైజ్ వద్ద భవ్య ఆనంద్ ప్రసాద్‌కు చెందిన రూ.70 లక్షలను టాస్క్‌ఫోర్స్ సీజ్ చేసింది.

### - దుబ్బాక, మునుగోడు ఉపఎన్నికల్లో



దుబ్బాక ఉపఎన్నికల సమయంలోనూ ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు సిట్ బృందం గుర్తించింది. ప్రస్తుత మెదక్ ఎంపీ రఘునందన్‌రావు బంధువులకు చెందిన రూ.కోటిని బేగంపేట పరిధిలో రాధాకిషన్‌రావు, బృందం, టాస్క్‌ఫోర్స్ సీజ్ చేసింది. మునుగోడు ఉపఎన్నిక సమయంలోనూ ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు సమాచారం అందుతోంది. స్పెషల్ ఇన్వెస్టిగేషన్

2లో..

## చంద్రబాబు రాజకీయాలను దిగజార్చారు

### - సింగయ్య మృతి వ్యవహారంపై స్పందించిన జగన్

- నా పర్యటనకు ఆంక్షలెందుకు? అంటూ నిలదీత
- ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మళ్లింపుకే కుట్రలు అంటూ ఆరోపణ
- మరణించిన కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచామని వెల్లడి
- మీ పర్యటనల్లో మరణిస్తే మీరేం చేశారు? అంటూ చంద్రబాబుకు సూటి ప్రశ్న



**అమరావతి (ప్రశ్న న్యూస్)** పల్నాడు జిల్లా పర్యటనలో సింగయ్య అనే వ్యక్తి మృతి తీవ్ర వివాదాస్పదం అయిన నేపథ్యంలో వైసీపీ అధినేత జగన్ సీఎం చంద్రబాబుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చంద్రబాబు తన తీరుతో రాజకీయాలను మరింత దిగజార్చారని ఆరోపిస్తూ, పలు కీలక

2లో..

## పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే

# బాధ్యత నాయకులదే

### - జిల్లాల పర్యటనకు సిద్ధమైన మీనాక్షి నటరాజన్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలను నెలకొల్పడానికి విస్తృత పర్యటనలకు సిద్ధమవుతోంది. ఏఐసీసీ (అఖిల భారత కాంగ్రెస్ కమిటీ) రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ త్వరలోనే రాష్ట్రంలోని పది ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్నట్లు ప్రకటించారు.

2లో..

# ఇరాన్ ప్రతీకార దాడులు

### - ఖతార్ లోని అమెరికా వైమానిక స్థావరం టార్గెట్

### - దోహా గగనతలం మూసివేత



**టెహ్రాన్ (ప్రశ్న న్యూస్)** ఇరాన్ ఖతార్‌లోని అల్ ఉడెయిడ్ ఎయిర్ బేస్‌లో ఉన్న అమెరికా సైనిక సిబ్బందిపై దాడులు నిర్వహించినట్లు ప్రకటించింది. తమ దేశంలోని 3 అణు స్థావరాలపై దాడి చేసిన అమెరికాపై సోమవారం రాత్రి ప్రతీకారం మొదలుపెట్టింది ఇరాన్. అమెరికా సైనిక స్థావరాలపై దాడి జరిపినట్లు

2లో..

## బీజేపీని ఢీకొనే దమ్ము మా పార్టీకి మాత్రమే ఉంది

### - హామీల అమలులో కూటమి సర్కార్ విఫలమైందన్న షర్మిల



**అమరావతి (ప్రశ్న న్యూస్)** కూటమి ప్రభుత్వంపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆమె ఆరోపించారు. తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలతో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న అనంతరం,

2లో..

## మావోయిస్టులకు అమిత్ షా మాస్ వార్నింగ్

తమ స్థావరాలకు చేరుకుంటారు. ఈ కాలాన్ని తమ బలాన్ని తిరిగి సమకూర్చుకోవడానికి, వ్యూహాలను రచించడానికి "విశ్రాంతి" సమయంగా ఉపయోగించుకుంటారు. అయితే ఈసారి వారికి అలాంటి అవకాశం ఉండదని అమిత్ షా తేల్చి చెప్పారు. "ప్రతి సంవత్సరం వానకాలంలో మావోయిస్టులు రెస్ట్ తీసుకుంటారు. కానీ ఈ వానకాలం వాళ్లకి నిద్ర లేకుండా చేస్తాం" అని ఆయన దృఢంగా ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం నక్సలిజం నిర్మూలనకు కట్టుబడి ఉందని, ఇందుకోసం సమగ్ర వ్యూహాన్ని అమలు చేస్తోందని అమిత్ షా నొక్కి చెప్పారు. భద్రతా బలగాల కార్యకలాపాలను మరింత ముమ్మరం చేస్తామని వివరించారు. అలాగే నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం ద్వారా స్థానిక ప్రజలను వారి ప్రభావం నుండి దూరం చేసేలా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. మావోయిస్టులు ఆయుధాలను వీడి లొంగిపోవాలని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కూడా కోరారు. అలా చేయకుండా అడవుల్లో ఉండే అరాచకాలు చేస్తామంటూ చూస్తూ ఊరుకోమన్నారు. గత కొన్నేళ్లుగా నక్సల్స్ ప్రభావం గణనీయంగా తగ్గిందని, మిగిలిన ప్రాంతాల నుండి కూడా వారిని తరిమి కొడతామని అమిత్ షా దీమా వ్యక్తం చేశారు. నక్సలిజం అనేది కేవలం భద్రతా సమస్య మాత్రమే కాదని, అభివృద్ధి లేమి మరియు నిరుద్యోగం వంటి సామాజిక-ఆర్థిక సమస్యలతో ముడిపడి ఉందని ప్రభుత్వం గుర్తించింది. అందుకే మౌలిక సదుపాయాల కల్పన, విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. లొంగిపోయే నక్సలైట్లకు పునరావాసం కల్పించడం, సాధారణ జీవనం గడపడానికి సహాయం చేయడం వంటి చర్యలు కూడా చేపడుతున్నారు. అమిత్ షా ప్రకటన భద్రతా బలగాలకు నూతనోత్సాహాన్ని నింపింది. రాబోయే వర్షాకాలంలో మావోయిస్టులపై నిరంతర ఆపరేషన్లు కొనసాగించడానికి ఇది సంకేతంగా నిలుస్తుంది. 2026 మార్చి నాటికి నక్సల్ రహిత భారతదేశం అనే లక్ష్యం నెరవేరుతుందో లేదో వేచి చూడాలి. అయితే, కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో దృఢ సంకల్పంతో ఉందని అమిత్ షా వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి.

## స్థానిక ఎన్నికలపై తీర్పు రిజర్వ్

కానీ ఎందుకు నిర్వహించలేదని హైకోర్టు ప్రశ్నించింది. వాదనలు పూర్తి కావడంతో హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. తెలంగాణలో జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీల ఎన్నికలల్లో జాప్యంపై హైకోర్టులో పిటిషన్ దాఖలు అయింది. గతంలోనే విచారణ జరిగింది. జనవరి 30, 2025న జరిగిన విచారణలో, హైకోర్టు బెంచ్ పంచాయతీ రాజ్ శాఖను మూడు వారాలలో సమాధానం దాఖలు చేయాలని ఆదేశించింది. కొంత జాప్యం తర్వాత ఇప్పుడు మళ్లీ విచారణకు వచ్చింది. గత విచారణలో ప్రభుత్వం ఫిబ్రవరిలోపు ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పింది.కానీ ఫిబ్రవరి ముగిసినపోయి మరో నాలుగు నెలలు గడిచిపోయినా ఎన్నికలు నిర్వహించలేదు. ఇప్పుడు మరో అరవై రోజుల సమయం కావాలని ఎన్నికల కమిషన్ హైకోర్టుకు తెలిపింది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల అనేక పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఇది గ్రామీణ ప్రాంతాలలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను దెబ్బతీస్తోందని పిటిషనర్ విచారణలో వాదించారు. స్థానిక సంస్థల ఎన్నికలు సంవత్సరాలుగా నిర్వహించకపోవడం వల్ల సంబంధిత గ్రామాలకు సంక్షేమ కార్యకలాపాలు అందకుండా పోయాయని పిల్‌లో వాదించారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర దాటి పోవడంతో పాటు అన్ని స్థానిక సంస్థలకు సంబంధించిన పాలక వర్గాల గడువు ముగిసింది. అన్ని పాలక వర్గాలు ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నాయి. పంచాయతీల పదవీ కాలం 2024 జనవరి 31న తేదీన, జిల్లా, మండల పరిషత్‌ల గడువు 2024 జులైలో ముగిసింది. స్థానిక సంస్థల పాలక మండలుల లేకపోవడం వల్ల కేంద్రం నుంచి వచ్చే నిధుల విడుదలలో జాప్యం జరుగుతోంది. ఎన్నికలు ఇంకా ఆలస్యం అయితే ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ. 1,500 కోట్లు నష్టం జరుగుతుందన్న అంచనాలు ఉన్నాయి. మరో వైపు కాంగ్రెస్ పార్టీ క్యాడర్ నుంచి కూడా ఎన్నికలు నిర్వహించాలన్న ఒత్తిడి వస్తోంది. స్థానిక ఎన్నికలు నిర్వహించాలన్న ఉద్దేశంతోనే వెంటనే ప్రభుత్వం రైతు భరోసా అమలు చేసిందని చెబుతున్నారు. ఈసారి రైతు భరోసాని రైతులందరి ఖాతాల్లో జమ చేశారు. ఇప్పుడు మరో రెండు నెలల గడువు కావాలని హైకోర్టును కోరడంతో స్థానిక ఎన్నికలు ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. కొంత మంది మంత్రులు వచ్చే పది రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ వస్తుందన్నట్లుగా మాట్లాడటం కూడా వివాదాస్పదం అయింది.

## మంచి ప్రభుత్వమే కానీ మెతక కాదు

అధికారంలోకి వచ్చామని ఏడాది కాలంలో బ్రాండ్ ఏపీ పునరుద్ధరణ జరిగిందని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో 20 వేల కిలోమీటర్ల రోడ్ల మరమ్మతులు జరిగాయన్నారు.వైసీపీ హయాంలో కుదేలైన ఆర్థిక వ్యవస్థను చంద్రబాబు గాడిలో పెడుతున్నారని ఆ ప్రభుత్వం వస్తే ఏంటి అని కొంత మంది అనుకుంటున్నారు. కానీ కూటమి ప్రభుత్వం మరో పదిహేను ఇరవై ఏళ్లు ఉంటుందని, ఈ ఐక్యతను తాను చెడగొట్టే పరిస్థితుల్లో లేనని స్పష్టం చేశారు. అసాంఘిక చర్యలను ఏమాత్రం సహించమని హెచ్చరించారు. గొంతులు కోస్తాం అనే నినాదాలకు భయపడేవారెవరూ లేరని హెచ్చరించారు. పనికిమాలిన బెదిరింపులు చేయకండి సంస్కారం ఉంది కాబట్టే పద్ధతిగా మాట్లాడుతున్నామని అధికారంలో లేకున్నా గత పాలకుల నియంత పోకడలు మారలేదు పోలీసులను వెంటాడుతాం అనే స్టేట్‌మెంట్లు ఇబ్బందిగా ఉన్నాయని గొంతులు కోస్తాం కుత్తుకలు కోస్తాం అంటే ఊరుకునేది లేదన్నారు.2019 నుంచి 2024 వరకు వైఎస్సార్సీపీ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందని, శాంతిభద్రతలు క్షీణించాయని పవన్ విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అభివృద్ధి శూన్యమైందని, ఐదేళ్లలో రాష్ట్రానికి అభివృద్ధి అనవసరంగా దూరమైందని తెలిపారు. వైఎస్సార్సీపీ పాలన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ వెలుగు వస్తుందా అని అనుమానించినట్లు, కానీ కూటమి ప్రభుత్వం రాకతో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తోందని పేర్కొన్నారు తాను బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి పారదర్శక పాలనకు ప్రాధాన్యత ఇస్తున్నానని, దీని వల్ల ప్రజల్లోనే కాకుండా పెట్టుబడిదారుల్లో కూడా నమ్మకం పెరిగిందని చెప్పారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, శాస్త్ర, అటవీ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను నివేదిక రూపంలో ప్రజలకు అందించామని తెలిపారు.వైసీపీ మళ్ళీ అధికారంలోకి రాదు, రావట్లేదు.గొంతులు కొసేస్తాం అని పిచ్చి బెదిరింపులు చేస్తే మక్కెలు విరగ్గొట్టి కింద కూర్చోబెడతాం.అవన్నీ సినిమాల్లో బాగుంటాయి, నేను కూడా సినిమాల్లో నుండి వచ్చిన వాడినేనని గుర్తు చేశారు. పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడొద్దు ఇక్కడ సరదాగా ఎవరూ లేరన్నారు. చాలా దెబ్బలు తిని ఇక్కడికి వచ్చాం రాజ్యాంగబద్ధంగా ఉన్నాం ఉంటామన్నారు. కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం మెతక ప్రభుత్వం కాదు పిచ్చి వేషాలు వేస్తే నార తీస్తాం గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు.

## రైతు భరోసా సంబరాలు చేసుకుందాం

రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా జమ చేసినట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన ఉద్ఘాటించారు. ఇది ఎకరానికి రూ.12,000 చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించబడిందని భట్టి స్పష్టం చేశారు. ఈ భారీ నిధుల విడుదల, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ప్రభుత్వ నిబద్ధతను చాటుతోంది.

### - వ్యవసాయ వృద్ధికి చేయూత..

గాంధీభవన్‌లో టీపీసీసీ (తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ) అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కోఆర్డినేటర్ల సమావేశంలో భట్టి విక్రమార్క ఈ వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ (అఖిల భారత కాంగ్రెస్ కమిటీ) ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, సీడబ్ల్యూసీ (కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ) సభ్యులు వంశీచంద్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథం, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ రియాజ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. రైతు భరోసా కింద నిధుల పంపిణీ ఈ నెల జూన్ 16న ప్రారంభమై.. జూన్ 24తో పూర్తవుతుందని భట్టి వివరించారు. ఈ స్వల్ప వ్యవధిలో ఇంత పెద్ద మొత్తంలో నిధులను రైతులకు చేరవేయడం ప్రభుత్వ సమర్థతకు నిదర్శనం. వ్యవసాయ పెట్టుబడి కోసం రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను ఇది గణనీయంగా తగ్గిస్తుంది. విత్తనాలు, ఎరువులు, కూలీ ఖర్చులు వంటి వాటికి ఈ నిధులు ఉపయోగపడతాయి. ఇది రైతులను అప్పుల ఊబి నుండి కాపాడి, ఆత్మవిశ్వాసంతో వ్యవసాయం చేయడానికి ప్రోత్సహిస్తుంది. తద్వారా రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తి పెరుగుతుంది. రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి.

### - రైతు భరోసా సంబరాలు..

రైతు భరోసా నిధుల విడుదల నేపథ్యంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు అన్ని మండల కేంద్రాల్లో రైతు భరోసా సంబరాలను పెద్ద ఎత్తున చేపట్టాలని భట్టి విక్రమార్క సూచించారు. ఈ సంబరాలు ప్రభుత్వ పథకాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచి, విశ్వాసాన్ని పెంపొందించడానికి దోహదపడతాయి. రైతులు తమకు అందిన సహాయాన్ని బహిరంగంగా ఆనందంగా జరుపుకోవడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ నిబద్ధత అందరికీ తెలుస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోనుందని తెలుస్తోంది. రైతులకు నీటిపారుదల సౌకర్యాలు, పంటలకు మద్దతు ధరలు, పంట నష్టాలకు పరిహారం వంటి అంశాలపై కూడా ప్రభుత్వం దృష్టి సారించనుంది. రైతు భరోసా పథకం తెలంగాణలోని లక్షలాది మంది రైతన్నల జీవితాల్లో కొత్త ఆశలను నింపి, వారిని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు దగ్గర నుంచి కూడా 4 ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతులకు రైతుభరోసా నిధులు జమ చేయలేదు. మొదటి సారి ఈ విధంగా ఎకరాలతో సంబంధం లేకుండా ప్రతీ భూమికి రైతుభరోసా అందించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఊహించిన దాని కంటే ఎక్కువగానే సంక్షేమ పథకాలు

అందించానని గుర్తుచేశారు.

### - గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రానికి తీవ్ర నష్టం

ముఖ్యమంత్రి చంద్రబాబు గత వైసీపీ ప్రభుత్వ విధానాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వారి అసమర్థ పాలన వల్ల రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, పెట్టుబడిదారుల్లో విశ్వాసం దెబ్బతిన్నదని ఆరోపించారు. మూడు రాజధానుల ప్రతిపాదనతో రాష్ట్ర ప్రగతి ఆగిపోయిందని, ఈ 'మూడు ముక్కలాట'తో రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని, వైసీపీ హయాంలో నిధులు పక్కదారి పట్టి దుర్వినియోగం అయ్యాయని విమర్శించారు.

### - అధికారంలోకి రాగానే కీలక నిర్ణయాలు, సంక్షేమానికి పెద్దపీట

తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ వంటి కీలక దస్త్రాలపై సంతకాలు చేశామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 213 అన్న క్యాంటీన్ల ద్వారా కేవలం 5 రూపాయలకే భోజనం అందిస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, అదే రోజున ఆటో డ్రైవర్లకు కూడా ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. 'తల్లికి వందనం' పథకం హామీని నిలబెట్టుకున్నామని, అడ్మిషన్లు పూర్తయిన తర్వాత ఒకటో తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేస్తామని ప్రకటించారు. రైతులకు 90 శాతం రాయితీతో డ్రిప్ పరికరాలు అందజేస్తున్నామని తెలిపారు.

### - శాంతిభద్రతలు, అభివృద్ధి పనులు

రాయలసీమలో ముఠా తగాదాలను పూర్తిగా అరికట్టామని, గంజాయి సాగును సమూలంగా నిర్మూలించామని చంద్రబాబు స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అమరావతి నిర్మాణ పనులను తిరిగి పట్టాలెక్కించామని, మూడేళ్లలో పూర్తి చేసి ప్రధాని మోదీని ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తామని అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,500 కోట్లు కేటాయించారని, విశాఖ రైల్వే జోన్ పనులు కూడా పురోగతిలో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తున్నామని, ఇప్పటివరకు 31 పారిశ్రామిక పాలసీలను తీసుకొచ్చామని పేర్కొన్నారు.

### - స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 మా లక్ష్యం

స్వర్ణాంధ్ర–2047 లక్ష్య సాధనే ధ్యేయంగా పనిచేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర తలసరి ఆదాయం రూ.2.6 లక్షలుగా ఉందని, 2047 నాటికి దీనిని రూ.55 లక్షలకు పెంచడమే లక్ష్యమని నిర్దేశించారు. రాష్ట్ర జీఎస్‌డీపీ పెరిగితే నిరంతరాయంగా రెవెన్యూ వృద్ధి చెందుతుందని, 2029 నాటికి తలసరి ఆదాయం, జీఎస్‌డీపీ గణనీయంగా పెరగాలని ఆకాంక్షించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి, ఈ లక్ష్య సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పీ–4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని కోరారు. తెలివితేటలను ఆచరణలో పెట్టినప్పుడే అద్భుతాలు ఆవిష్కృతమవుతాయని స్పష్టం చేశారు.

## గాంధీ భవన్ ముందు గొర్రెల మందతో నిరసన

గొర్రెల మందతో ఆందోళన చేశారు. ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని, క్యాబినెట్ లో యాదవ వర్గానికి ప్రాతినిథ్యం కల్పించాలని నినాదాలు చేశారు. పీసీసీ కార్యవర్గంలో యాదవులకు ప్రాధాన్యత తగ్గిందని ఈ సందర్భంగా నేతలు ఆరోపించారు. వ్యాన్ లో గొర్రెలను తీసుకొని వచ్చి గాంధీ భవన్ ఆవరణలో నిరసన తెలిపారు. అనంతరం గొర్రెలను గాంధీ భవన్ లోపలికి పంపించేందుకు ప్రయత్నించగా భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, గొల్ల కురుమల నేతల మధ్య స్వల్ప వాగ్వాదం చోటు చేసుకుంది.

అనంతరం గొల్ల కురుమల సంక్షేమ సంఘం నాయకులు గాంధీ భవన్ వెలుపల నిరసన వ్యక్తం చేశారు. గొల్ల కురుమల నేతలు చేపట్టిన ఈ నిరసనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఈ వీడియోను షేర్ చేస్తూ.. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో గొర్రెల పంపిణీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం మేనిఫెస్టోలో ఊదరగొట్టిందని విమర్శించారు. అయితే, గొర్రెల పంపిణీ మాట దేవుడెరుగు, వాటికోసం కట్టిన డీడీ పైసలు కూడా వాపస్ ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ముఖ్యమంత్రి మాటలు వినీ వినీ విసిగిపోయిన యాదవ, కురుమ సోదరులు గాంధీ భవన్ కు గొర్రెలు తోలుకొని వచ్చి నిరసన తెలియజేశారని హరీశ్ రావు వ్యాఖ్యానించారు.

## 2018 ఎన్నికల నుంచే ఫోన్ ట్యాపింగ్

బ్రాంచ్ ఐజీ ప్రభాకర్‌రావు ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ టీమ్ రంగంలోకి దిగినట్లు తెలిసింది. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి ద్వారా గాంధీనగర్ పీఎస్ పరిధిలో రెక్కీ నిర్వహించారు. నల్గొండలోని కాంగ్రెస్ నేతల అనుచరులు, సహచరుల నుంచి రూ.3.50 కోట్లను స్వాధీనం చేసుకున్నారు.

### -సిట్ ముందుకు 5 సార్లు వచ్చిన ప్రభాకర్ రావు

మరోవైపు ఫోన్ ట్యాంపిగ్ కేసు దర్యాప్తు దాదాపు తుదిదశకు చేరుకున్నట్లుగా కనిపిస్తోంది. ఆ కేసులో ఇప్పటివరకు నలుగురు నిందితులను అరెస్ట్ చేసిన సిట్, ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్‌రావును విడతల వారీగా విచారిస్తోంది. ఇప్పటివరకి ఐదుసార్లు సిట్ విచారణకి ప్రభాకర్ రావు హాజరుకాగా, సేకరించిన ఆధారాలు ముందుంచి వివరాలు రాబట్టింది. వాటితో పాటు బాధితులిచ్చిన వాగ్మూలం, ప్రణీత్‌రావు నుంచి సేకరించిన వివరాల ఆధారంగా ప్రభాకర్ రావును సుధీర్ఘంగా విచారించారు.

### - మాజీ సీఎస్ కోసం నిరీక్షణ

ప్రభాకర్ రావు వాంగ్మూలం ఆధారంగా అప్పటి ఉన్నతాధికారులు సహా రివ్యూకమిటి సభ్యుల స్టేట్‌మెంట్లను సిట్ రికార్డ్ చేసింది. అప్పటి జీఏడీ కార్యదర్శి, న్యాయశాఖ సెక్రటరీ స్టేట్‌మెంట్‌లను రికార్ట్ చేశారు. విదేశాల్లో ఉన్న మాజీ సీఎస్ శాంతికుమారి వచ్చిన తర్వాత అమె వాంగ్మూలాన్ని సిట్ నమోదు చేయనుంది. అంతకు ముందు అప్పటి హోంశాఖ కార్యదర్శి జితేందర్, అప్పటి ఇంటిలిజెన్స్ చీఫ్ అనిల్ కుమార్ నుంచి లిఖిత పూర్వక వాంగ్మూలాన్ని సిట్ తీసుకుంది.

జీఏడీ, లా కార్యదర్శులు ఇచ్చి స్టేట్‌మెంట్‌లో ప్రభాకర్‌రావు, తమను తప్పుదోవ పట్టించాడని పేర్కొనట్లు తెలిసింది. ట్యాపింగ్ కేసులో తన స్టేట్‌మెంట్ ఇవ్వాలని మాజీ మంత్రి, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌కి సిట్ అధికారులు సమాచారమిచ్చారు. ముందస్తు కార్యక్రమాల దృష్ట్యా విచారణకు హాజరు కాలేదు. మంగళవారం ఉదయం 11గంటలకు విచారణకు హాజరవుతానని ఆయన సమాచారం ఇచ్చారు. బీజేపీ నేత గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి కూడా సిట్ ఎదుట తన వాగ్మూలం ఇవ్వనున్నారు.

## కంచ గచ్చిబౌలి భూములపై విచారణ వాయిదా

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో కొనసాగుతున్న విచారణ వాయిదా పడింది. ఈ భూములకు సంబంధించి దాఖలైన పలు ప్రజాప్రయోజన వ్యాజ్యాలపై (పిల్) విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది. వివరాల్లోకి వెళితే, కంచ గచ్చిబౌలిలోని వివాదాస్పద భూములను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థకు (టీజీఐఐసీ) అప్పగించింది.

ఈ భూములను అభివృద్ధి చేసి, ఐటీ కంపెనీలకు కేటాయించేందుకు టీజీఐఐసీ ప్రణాళికలు కూడా సిద్ధం చేసింది. ఈ క్రమంలో, సదరు భూములను యంత్రాలతో చదును చేసే పనులు ప్రారంభించడంతో, ఈ చర్యలను నిలుపుదల చేయాలని కోరుతూ హైకోర్టులో వేర్వేరుగా నాలుగు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై విచారణ సందర్భంగా, టీజీఐఐసీకి భూములను కేటాయిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను రద్దు చేయాలని పిటిషనర్లు న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. అయితే, కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించిన కేసు ఇప్పటికే సుప్రీంకోర్టులో విచారణలో ఉందని ధర్మాసనం దృష్టికి వచ్చింది.
ఈ నేపథ్యంలో, సుప్రీంకోర్టులో కేసు విచారణలో ఉన్నందున, ఇక్కడ విచారణను కొనసాగించడం సమంజసం కాదని భావించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం, తదుపరి విచారణను మూడు వారాల పాటు వాయిదా వేసింది. దీంతో ఈ భూముల భవితవ్యంపై మరికొంత కాలం సందిగ్ధత కొనసాగనుంది.

## చంద్రబాబు రాజకీయాలను దిగజార్చారు

సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తన పర్యటనలపై ఆంక్షలు ఎందుకు విధిస్తున్నారని, కార్యకర్తలు తనను కలవకుండా ఎందుకు కట్టడి చేస్తున్నారని జగన్ ప్రశ్నించారు. "గతంలో మీరు గానీ, మీ మిత్రుడు పవన్ కల్యాణ్ గానీ పర్యటనలు చేసినప్పుడు మేమెప్పుడైనా ఇలాంటి ఆంక్షలు విధించామా?" అని నిలదీశారు. ప్రతిపక్ష నాయకుడిగా పార్టీ కార్యకర్తల ఇళ్లకు వెళ్లడం, రైతులు, ప్రజలకు సంఘీభావం తెలపడం తప్పా అని ప్రశ్నించారు. జడ్ ప్లస్ కేటగిరీ భద్రత అనేది మాజీ ముఖ్యమంత్రులకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దానిని తమకు నచ్చినప్పుడు ఉపసంహరించుకునే అధికారం ఏ ప్రభుత్వానికీ ఉండదని జగన్ స్పష్టం చేశారు. "మీకు మూడ్ వచ్చినప్పుడు భద్రత ఇస్తాం, లేనప్పుడు ఉపసంహరించుకుంటాం అనడానికి ఇది మీ ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉండదు. ఇది నాకైనా, మీకైనా వర్తించే ప్రోటోకాల్" అని స్పష్టం చేశారు. జడ్ ప్లస్ భద్రత కలిగిన మాజీ ముఖ్యమంత్రి పర్యటన గురించి ముందుగానే సమాచారం ఇచ్చిన తర్వాత, అందుకు తగిన భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉంటుందని గుర్తుచేశారు. తన పర్యటన సందర్భంగా రూట్ మ్యాప్ ఇచ్చినప్పటికీ, పైలట్ వాహనాలు, రోప్ పార్టీలు వంటి భద్రతా ఏర్పాట్లు ఎందుకు కొరవడ్డాయని జగన్ ప్రశ్నించారు. "జనం ఎక్కువగా ఉన్నప్పుడు, జడ్ ప్లస్ భద్రత ఉన్న మాజీ ముఖ్యమంత్రి వాహనం చుట్టూ రోప్ పార్టీ ఉండాల్సిన అవసరం లేదా? ఒకవేళ భద్రత కల్పించి ఉంటే, వాహనం కింద మనుషులు ఎలా పడగలుగుతారు? మీరు భద్రత కల్పించలేదన్నది నిజమా, లేక వాహనం కింద ఎవరూ పడలేదన్నది నిజమా?" అని ఆయన నిలదీశారు.జడ్ ప్లస్ భద్రత ఉన్న మాజీ ముఖ్యమంత్రికి బుల్లెట్ ప్రూఫ్ వాహనం, ప్రభుత్వ డ్రైవర్‌ను కేటాయించడం కూడా ప్రోటోకాల్‌లో భాగమేనని జగన్ తెలిపారు. "మీరు సరైన బుల్లెట్ ప్రూఫ్ వాహనం ఇవ్వకపోతే, ప్రభుత్వ అనుమతితో నా సొంత డబ్బుతో వాహనం కొనుక్కున్నాను. డ్రైవర్‌ను మీరే ఇచ్చారు. మరి మీ ప్రభుత్వ డ్రైవర్ నడుపుతున్న వాహనానికి, మీరు ఏర్పాటు చేయాల్సిన పైలట్, రోప్ పార్టీల భద్రతా ఏర్పాట్లకు మీదే కదా బాధ్యత?" అని ప్రశ్నించారు. ఈ ఘటనపై ఆరోజు ఎస్పీ ఇచ్చిన స్టేట్‌మెంట్ సంగతి ఏమిటని కూడా జగన్ ప్రస్తావించారు.ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే చంద్రబాబు ఇటువంటి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని జగన్ ఆరోపించారు. "గతంలో మీరు ఇచ్చిన హామీలు, బాండ్లు, మేనిఫెస్టోలోని అబద్ధాలు, మోసాలను నేను ప్రెస్ మీట్ పెట్టి బయటపెట్టాను. మీ పాలనా వైఫల్యాలు, రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో మీరు చేస్తున్న భయంకర పాలన, రాష్ట్రంలో విచ్చలవిడి అవినీతి, ఖజానాకు జరుగుతున్న నష్టం, రైతులు, అక్కచెల్లెమ్మలు, పిల్లల బతుకులు అతలాకుతలం అవుతున్న తీరును ఎత్తిచూపితే, వాటికి సమాధానం చెప్పలేక, ప్రజల్లో మీపై ఉన్న వ్యతిరేకతను, నాపై ఉన్న ప్రేమను చూసి తట్టుకోలేక, మీరు మరింత దిగజారి డైవర్షన్ రాజకీయాలు చేయడం హేయమైన చర్య" అని జగన్ విమర్శించారు. ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకుని మారాలని హితవు పలికారు. సత్తెనపల్లి నియోజకవర్గం రెంటపాల గ్రామానికి వెళ్లి తిరిగి వస్తున్నప్పుడు జరిగిన దురదృష్టకర ఘటన తన దృష్టికి వచ్చిందని జగన్ తెలిపారు. "వెంటనే మా పార్టీ ప్రత్తిపాడు ఇన్‌ఛార్జి బాలసాని కిరణ్, మాజీ మంత్రి అంబటి రాంబాబుతో పాటు ఇతర నాయకులు ఆస్పత్రికి చేరుకున్నారని తెలిసింది. మరుసటి రోజు నేను కూడా ఆ కుటుంబాన్ని పరామర్శించి, రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించాను. ఒక మనిషిని కోల్పోయిన కుటుంబానికి చేతనైనంత సహాయం చేయడం మా బాధ్యత. మరణించిన వ్యక్తి మమ్మల్ని అభిమానించే వ్యక్తి అయినప్పుడు ఆ బాధ్యత మరింత పెరుగుతుంది. ఇదే పర్యటనలో గుండెపోటుతో మరణించిన మరో అభిమాని విషయంలోనూ ఇలాగే స్పందించాం. అయినా మాపై విషప్రచారం చేస్తున్నారు. మానవత్వం, నైతికత గురించి మీరు పాఠాలు చెప్పడమే ఆశ్చర్యం" అని జగన్ అన్నారు."చంద్రబాబు గారూ, మీ పర్యటనలు, మీటింగులలో చనిపోయిన వారి విషయంలో మీరేం చేశారు? ఎంత చేశారు? మీరా మానవత్వం, నైతికత గురించి మాట్లాడేది? ఇప్పటికైనా మారండి!" అంటూ జగన్ తన ప్రశ్నలను ముగించారు.

## పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులదే

ఈ పర్యటనలకు ముందు నియోజకవర్గ స్థాయి నేతలతో ఆమె కీలక సమావేశాన్ని నిర్వహించి పార్టీ కార్యక్రమాల అమలుకు సంబంధించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మీనాక్షి నటరాజన్ పార్టీ శ్రేణులకు 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఈ నినాదం మహాత్మాగాంధీ (బాపు) అహింసా సిద్ధాంతం, డా. బి.ఆర్. అంబేద్కర్ (భీమ్) సామాజిక న్యాయం, భారత రాజ్యాంగ (సంవిధాన్) పరిరక్షణకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని చాటి చెబుతుంది.ముఖ్యంగా.. రాజ్యాంగ పరిరక్షణ కోసం 'జై సంవిధాన్' కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంచాలని ఆమె నేతలకు దిశానిర్దేశం చేశారు. ఇది రాజ్యాంగ విలువల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులపై ఉందని మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించి వాటిని లబ్ధిదారులకు చేరువ చేయడంలో స్థానిక నాయకులు కీలక పాత్ర పోషిస్తారు. ఇది ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తుంది. మీనాక్షి నటరాజన్ పార్టీలో సీనియర్, జూనియర్ తేడా లేకుండా సమన్వయంతో కలిసి పనిచేయాలని నేతలకు సూచించారు.ఇది అంతర్గత విభేదాలను తగ్గించి పార్టీని బలోపేతం చేయడానికి అవసరం అవుతుంది. రాబోయే జిల్లా పర్యటనల సందర్భంగా ఒక్కో గ్రామంలో నియోజకవర్గ నేతలు రాత్రి బస చేసి, పరిసరాలను శుభ్రం చేయాలని ఆమె ఆదేశించారు. ఇది ప్రజలతో మమేకమవడానికి, స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి ఒక మంచి అవకాశంగా చెప్పుకోవచ్చు. నామినేటెడ్ పోస్టులు రాని వారికి పార్టీలో, ప్రభుత్వంలో తగిన చోటు కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. తద్వారా నిబద్ధత కలిగిన కార్యకర్తలకు గుర్తింపు లభించనుంది. ఎప్పటి నుంచో పార్టీలో పని చూస్తూ ఎలాంటి పదవులు దక్కలేదని అసంతృప్తితో ఉన్నవారికి ఇది ఊరట కల్పించే చర్యగా భావించవచ్చు.సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని దాని ఆధారంగానే పార్టీలో, ప్రభుత్వంలో పదవుల పంపిణీ జరుగుతుందని మీనాక్షి నటరాజన్ అన్నారు. పార్టీలో సీనియారిటీతో పాటు సిన్సియారిటీని (నిజాయితీని) కూడా ప్రాతిపదికగా తీసుకొని పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. ఇటీవల ఆమె పీసీసీ (ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ) అబ్జర్వర్లు, అన్ని జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో జరిగిన జూమ్ మీటింగ్‌లో ఆమె, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌తో కలిసి మాట్లాడారు. నియోజకవర్గాల వారీగా పీసీసీ అబ్జర్వర్లు ఇచ్చిన నివేదికల ఆధారంగా జిల్లా, మండల అధ్యక్షులను ఎలా నియమించాలనే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా, సమాజంలో 'ఎవరి వాటా వారికే' అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతామని ఆమె తెలిపారు. ఇప్పటి వరకు ఇచ్చిన ప్రతి పదవిలోనూ సామాజిక న్యాయం పాటించామని, ఇకపై కూడా ఇదే పద్ధతిని పాటిస్తామని మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు. ఇది పార్టీకి అన్ని వర్గాల ప్రజల మద్దతును పొందడంలో సహాయపడుతుంది.

## ఇరాన్ ప్రతీకార దాడులు

ప్రకటనను దేశభక్తి గీతాలతో పాటు ఇరాన్ అధికారులు విడుదల చేశారు, దాడిని "అమెరికా దూకుడుకు ఇరాన్ బలగాల శక్తివంతమైన, విజయవంతమైన ప్రతిస్పందన" అని వర్ణిస్తూ టెలివిజన్‌లో శీర్షికను ప్రదర్శించారు. అమెరికా వైమానిక కేంద్రాలపై మూడు మిస్సైల్ దాడులు చేసినట్లు ఇరాన్ ప్రభుత్వం స్పష్టం చేసింది.

### - దోహాలో పేలుళ్లు, గగనతలం మూసివేత

ప్రకటనకు కొద్దిసేపటి ముందు, ఈ ప్రాంతంలో పెరుగుతున్న ఉద్రిక్తతల నడుమ ఖతార్ అకస్మాత్తుగా తన గగనతలాన్ని మూసివేసింది. టెహ్రాన్, ఇరాన్ అణు స్థావరాలపై అమెరికా వైమానిక దాడులకు ప్రతిస్పందనగా చేసిన బెదిరింపుల తరువాత, ఖతార్ రాజధాని దోహాలో పేలుళ్లను విన్నట్లు ప్రత్యక్ష సాక్షి రాయిటర్స్‌కు తెలిపారు. ఖతార్ విదేశాంగ మంత్రిత్వ శాఖ, న్యూస్ ఏజెన్సీలో ఒక ప్రకటన విడుదల చేశారు. 'ఇటీవలి పరిణామాలకు ప్రతిస్పందనగా ఇరాన్ తీసుకున్న నిర్ణయాల్లో ఈ దాడులు ఒకటి. అమెరికా సైనిక స్థావరాలు లక్ష్యంగా మరిన్ని దాడులు కొనసాగుతాయి. ఖతార్ అధికారులు "ప్రాంతీయ, అంతర్జాతీయ భాగస్వాములతో సమన్వయంతో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఇరాన్ అధికారిక ఛానెల్‌ల ద్వారా ప్రజలకు తాజా సమాచారాన్ని అందిస్తారు" అని పేర్కొన్నారు.

### - అమెరికా, యూకే ఎంబసీలు హెచ్చరికలు జారీ

ఖతార్‌లోని అమెరికా ఎంబసీ ఒక రోజు ముందు తన వెబ్‌సైట్‌లో హెచ్చరికను జారీ చేసింది. దేశంలోని అమెరికా పౌరులను "తదుపరి నోటీసు వచ్చే వరకు ఆశ్రయం పొందండి. అని సూచంచింది. కానీ మరింత వివరణ ఇవ్వలేదు. అసోసియేటెడ్ ప్రెస్ ఎంబసీ నుండి చేసిన ప్రయత్నాలు ఫలితాన్ని ఇవ్వలేదు. కొన్ని గంటల తరువాత, బ్రిటిష్ ఎంబసీ కూడా ఇదే విధంగా సలహాను జారీ చేసింది. మాజీ అధ్యక్షుడు బైడెన్ పరిపాలనలోని ఒక సీనియర్ అధికారి అసోసియేటెడ్ ప్రెస్‌తో మాట్లాడుతూ, వైట్ హౌస్, పెంటగాన్ రెండూ అల్ ఉడెయిడ్ ఎయిర్ బేస్‌కు ముప్పు గురించి తెలుసునన్నారు. ఈ విషయంపై బహిరంగంగా మాట్లాడలేకపోతున్నానని పేర్కొంటూ తన పేరును వెల్లడించడానికి ఆ అధికారి నిరాకరించారు.
ఉద్రిక్త పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ఖతార్‌లోని భారత ఎంబసీ భారతీయులను "జాగ్రత్తగా ఉండాలని, ఇళ్లలోనే ఉండాలని" కోరుతూ ఒక సలహా జారీ చేసింది. "దయచేసి ప్రశాంతంగా ఉండండి, స్థానిక వార్తలు, సూచనలు గమనిస్తూ.. ఖతార్ అధికారుల మార్గదర్శకాలను పాటించండి. ఎంబసీ కూడా మా సోషల్ మీడియా ఛానెల్‌ల ద్వారా అప్‌డేట్ చేస్తుంది." అని సూచించారు. ఇరాన్ నుండి నేరుగా పర్షియన్ గల్ఫ్ అవతల ఉన్న ఖతార్, %ఖూ% మిలిటరీ సెంట్రల్ కమాండ్ ఫార్వర్డ్ హెడ్‌క్వార్టర్స్ అయిన అల్ ఉడెయిడ్ ఎయిర్ బేస్‌ను కలిగి ఉంది. గల్ఫ్ దేశం ఇరాన్‌తో దౌత్య సంబంధాలను కొనసాగిస్తుంది. ఆ దేశంతో భారీ ఆఫ్‌షోర్ నేచురల్ గ్యాస్ ఫీల్డ్‌ను పంచుకుంటోంది. టెహ్రాన్ నుండి అమెరికా స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని బెదిరింపులు ఉన్నప్పటికీ, ఇటీవల అమెరికా సైనిక దాడుల తర్వాత తాజాగా ఇరాన్ అన్నంత పని చేసింది.

## వాజేడు మండల కేంద్రంలో శ్రమదాన కార్యక్రమం



వాజేడు(ప్రశ్న న్యూస్) ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో హైస్కూల్ కు వెళ్లే దారి బురదమయంగ మారి విద్యార్థులకు ఆటంకంగా ఉండడంతో వాజేడు గ్రామస్తులు పోలీసుల ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం సోమవారం చేపట్టారు బురదమయంగా ఉన్న ప్రాంతాన్ని ప్లేయర్స్ చిప్స్ తొ నింపారు. అదేవిధంగా సొంత సెంటర్లో బురదమయంగా ఉన్న రోడ్డును ప్లేయర్స్ తో నింపి స్వచ్ఛందంగా శ్రమదానం చేశారు ఈ కార్యక్రమంలో వాజేడు ఎస్సై జక్కుల సతీష్. ములుగు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ బాబు మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ సొసైటీ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాథరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జమ్ముకాశ్మీర్ ను భారత రాజ్యాంగంలో
# భాగస్వామ్యం చేసిన ముఖర్జీ కృషి ఎనలేనిది

**- ఆర్టికల్ 370,35 ఏ రద్దు చారిత్రాత్మక పరిణామం**
**- భాజపా కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్, బోయినిపల్లి మండల ఇంచార్జి : దుబ్బాల శ్రీనివాస్**
**- మండల కేంద్రంలో ఘనంగా "ముఖర్జీ బలిదాన్ దివస్"**

బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో, భాజపా మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురాం నాయకత్వంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో బూత్ అధ్యక్షులు మొక్కలు నాటి, డాక్టర్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బోయినిపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రధాన కార్యక్రమానికి భాజపా కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్, బోయినిపల్లి మండల ఇంచార్జి దుబ్బాల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " జమ్మూ కాశ్మీర్‌ను భారత రాజ్యాంగ వ్యవస్థలో భాగం చేయడంలో ఆర్టికల్ 370, 35-ఏ రద్దు చారిత్రక పరిణామం. ఇది డాక్టర్ ముఖర్జీ దృష్టి, ధైర్యానికి ఫలితం," అన్నారు. "సంఘటిత భారత్ లక్ష్యంగా, సనాతన ధర్మ పరిరక్షణే ధ్యేయంగా పనిచేసిన ఆయన జీవితం దేశయువతకు మార్గదర్శకమని" కొనియాడారు. "'ఏక్ దేశ్ మే దో విధాన్‌%ో%' అనే నినాదంతో ఆయన దేశానికి శాశ్వత చరిత్రగా



నిలిచారన్నదే సత్యం," అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా మండలాధ్యక్షులు ఎడపల్లి పర్శరాం, భాజపా జిల్లా కౌన్సిల్



సభ్యులు ఉదారి నరసింహా చారి, మాజీ మండలాధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి,భాజపా నాయకులు బొంగోని అశోక్ గౌడ్, కొనుకటి హరీష్,స్వామి కుమార్, కిరణ్, వినోద్, బూత్ అధ్యక్షులు భోగోజి గంగాధర్ చారి, గడ్డమీది నరేష్, రాజేంద్రప్రసాద్, కళ్యాణం అనిల్, చంద్రయ్య, బాల్ రెడ్డి, ఇల్లందుల పర్శరాములు,జనగామ లక్ష్మణ్, బాలయ్య, రాచర్ల రాజేశం, రంజిత్, నవీన్, సారంపల్లి రాజు, తిరుపతి, బ్రహ్మ ప్రసాద్, వినయ్,
తదితర నాయకులు,బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా చనిపోయిన వారి కుటుంబాలకు ఒక భరోసా.



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మండలం గోపాల్పూర్ గ్రామానికి చెందిన చొప్పరి ఓదెలు ఇటీవల అనారోగ్యం తో చనిపోవడం జరిగింది, అతడు ఎస్బిఐ లైఫ్ లో 2 పాలసీ లు స్మార్ట్ స్కాలర్ 50 వేలు అండ్ ప్లాటినం ప్లస్ 50 వేలు తీసుకోవడం వల్ల అతని ఫ్యామిలీ కి 10లక్షల 50 వేలు ఇన్సూరెన్స్ ఈ రోజు బ్రాంచ్ మేనేజర్ మురళి , యూనిట్ మేనేజర్ రమేష్ సార్ చేతుల మీదుగా అతని భార్య కి ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో లైఫ్ అడ్వైజర్ లు వేణు కడియాల , మోటూరి నాగరాజు, కొంతం రమేష్, కోడూరి వెంకటేష్, మెడగోని వెంకటేష్, మేకల రాంచందర్, గొబ్బూరి వంశీ, అశోక్, రాజమల్లయ్య, శ్రావణ్, రవి లు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో విగ్రహాల తొలగింపుపై
# హిందూ జేఏసీ ఆందోళన

**- ఆలయ సంప్రదాయాలను కాపాడాలి-హిందూ జేఏసీ**
**- ధర్మాదాయ శాఖ కమీషనర్ కు వినతిపత్రం అందజేత**

వేములవాడ,(ప్రశ్న న్యూస్) శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అభివృద్ధి పనుల పేరుతో హిందూ దేవతల విగ్రహాలు తొలగించడంపై హిందూ జేఏసీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ చర్యలు హిందూ భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో హిందూ జేఏసీ ప్రతినిధులు హైదరాబాద్ లో సోమవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అభివృద్ధి పనుల్లో ఆలయ పవిత్రతను కాపాడేలా చర్యలు



తీసుకోవాలని, హిందూ సంప్రదాయాలకు భంగం కలిగించే మార్పులకు తావు ఉండకూడదని విజ్ఞప్తి చేశారు.
- వినతిలో పేర్కొన్న ప్రధాన అంశాలు ఇవే
- ఆలయంలో జరుగుతున్న కాంట్రాక్ట్ పనులు హిందువులకే అప్పగించాలి



- అన్యమతస్తుల నిర్మాణాలను తొలగించి వేరే ప్రదేశంలో ఏర్పాటు చేయాలి
- ఆలయ పౌరాణికతను కాపాడాలి
- భక్తుల విశ్వాసాన్ని అపహాస్యం చేసే చర్యలు తక్షణం నిలిపివేయాలి

వినతిపత్రం అందజేసి వారిలో హిందూ జేఏసీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మదన్ గుప్తా, గడప కిషోర్ రావు, నామాల శేఖర్, పల్లెల శేఖర్, జితేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## దక్షిణ కాశీ వేములవాడ ఆలయంలో లైవ్ టెలీకాస్ట్- భక్తులకు ప్రత్యక్ష దర్శన భాగ్యం

**- రాజన్నాలయంలో లైవ్ టీవీలు ఏర్పాటు**
**- నిత్యం ఇంచార్జి ఈఓ రాధాభాయి పర్యవేక్షణ**




వేములవాడ,(ప్రశ్న న్యూస్) దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం నూతనంగా లైవ్ టీవీలను ఏర్పాటు చేశారు. క్యూలైన్లు, లడ్డూ కౌంటర్ వంటి కీలక ప్రాంతాల్లో ఈ టీవీలు ఏర్పాటు చేయడం ద్వారా భక్తులు ఆలయంలో



జరుగుతున్న పూజా కార్యక్రమాలను ప్రత్యక్షంగా వీక్షించవచ్చు.ప్రతి రోజు ఆలయంలోని పరిస్థితులను ఆలయ ఇంచార్జి ఈఓ రాధాబాయి స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు సమాచారం అందుబాటులో ఉండేందుకు పూజా కార్యక్రమాల టైమింగ్స్, భక్తుల రద్దీ వంటి వివరాలు లైవ్ ద్వారా ప్రసారమవుతున్నాయి.అలాగే, ఆలయం అధికారిక వెబ్‌సైట్‌తో పాటు ఎస్సారార్డీ యూట్యూబ్ ఛానల్‌ను భక్తులు ఫాలో కావాలని ఆలయ అధికారులు విజ్ఞప్తి చేశారు. దీంతో భక్తులు ఎప్పటికప్పుడు గుడి కార్యక్రమాలను తెలుసుకునే అవకాశం కలుగుతుంది.ఈ నేపథ్యంలో పలువురు భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పర్యావరణ సంరక్షణ మత్తుకు వ్యతిరేకంగా ఓ అడుగు..!
# రూరల్ పోలీసుల వినూత్న కార్యక్రమం..!!

**- మాదక ద్రవ్యాల అవగాహన వారోత్సవాల్లో భాగంగా మొక్కలు నాటిన వేములవాడ రూరల్ పోలీసులు**
**- విద్యార్థులకు దిశా నిర్దేశం చేసిన రూరల్ పోలీసులు**







**వేములవాడ** ,(ప్రశ్న న్యూస్) మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నివారణపై జరుగుతున్న అవగాహన వారోత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ పోలీసులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. వేములవాడ రూరల్ మండలంలోని నూకలమర్రి గ్రామ ప్రభుత్వ పాఠశాల వద్ద సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో పోలీసులు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిచ్చారు. ఈ సందర్భంగా రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "మాదక ద్రవ్యాలు మన ఆరోగ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేస్తాయి. వాటి దుష్ప్రభావాలపై విద్యార్థులు ముందుగా అవగాహన కలిగి ఉండాలి. అదేవిధంగా, తెలియని వ్యక్తులు ఇచ్చే పదార్థాలు,చాక్లెట్లు తీసుకోవద్దు," అని హెచ్చరించారు.
ఏదైనా అనుమానాస్పద సమాచారం ఉన్నప్పుడు వెంటనే 1908 నెంబర్‌కు సమాచారం అందించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ అంజయ్య, పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు,విద్యార్థులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం రాజన్న గుడిలో భక్తుల సందడి

**- సుమారుగా 50 వేలకు పైగా భక్తుల దర్శనం**



వేములవాడ, (ప్రశ్న న్యూస్) వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. స్వామివారికి ఇష్టమైన రోజు కావడంతో భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చి ముందుగా ధర్మగుండంలో స్నానాలు ఆచరించారు. కోడె మొక్కులతో తలనీలాలు సమర్పించుకొని సేవలో తరించారు. భక్తులకు దర్శనంలో ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. అనుబంధ ఆలయాల్లో కూడా భక్తుల సందడి నెలకొంది.సుమారుగా



## జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందనడంలో సందేహం లేదు.

### రైతు నేస్తం, క్రీడా విధానం, ఇతర కీలక తీర్మానాలు..

రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, రైతు భరోసా నిధుల విడుదల నేపథ్యంలో ప్రతి మండల కేంద్రంలో సంబరాలు నిర్వహించాలని మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో నేడు సాయంత్రం 6 గంటలకు సచివాలయం ఎదురుగా రైతు నేస్తం సభను నిర్వహించాలని నిర్ణయించారు. ఇది ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న నిబద్ధతను చాటి చెబుతుంది. దీంతో పాటు ఆదర్శ రైతులను మళ్లీ తీసుకురానున్నట్లు తెలిపారు. వీటితో పాటు నూతన క్రీడా విధానానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికి, క్రీడాకారులకు మెరుగైన శిక్షణ, వసతులు కల్పించడానికి ఈ విధానం దోహదపడుతుంది. రాష్ట్రంలో స్పోర్ట్స్ విశ్వవిద్యాలయాన్ని తీసుకువస్తామన్న ప్రభుత్వ ప్రకటనకు ఇది కొనసాగింపుగా చెప్పుకోవచ్చు. మరో ముఖ్య నిర్ణయం ఏంటంటే అన్ని కలెక్టర్ కార్యాలయాల ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాలను (కొత్త నమూనా) ఏర్పాటు చేయాలని మంత్రివర్గం తీర్మానించింది.ఇది రాష్ట్ర అస్తిత్వాన్ని, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించనుంది. హుజురాబాద్‌లోని న్యాయ కళాశాలలో ఈ ఏడాది నుంచే అడ్మిషన్లు ప్రారంభించాలని కూడా నిర్ణయించారు. ఇది ఆ ప్రాంతంలో విద్యాభివృద్ధికి దోహదపడుతుంది. అంతేకాకుండా అన్ని శాఖల పెండింగ్ బిల్లులపై కూడా లోతైన చర్చ జరిగింది. వాటిని త్వరితగతిన పరిష్కరించే మార్గాలపై దృష్టి సారించారు.

### కేబినెట్ భేటీలో తీసుకున్న పలు నిర్ణయాలు..

- నేడు సాయంత్రం 4 గంటలకు రైతునేస్తం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం.
- అన్ని కలెక్టరేట్లలో డిసెంబరు 9 నాటికి తెలంగాణ విగ్రహాలు ఏర్పాటు చేయడం.
- బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకునేందుకు చట్టం, న్యాయపరంగా అన్ని చర్యలు తీసుకోవాలని నిర్ణయం.
- విభజన చట్టంలోని పెండింగ్ అంశాలపై రెండు రాష్ట్రాల అధికారుల కమిటీల సమావేశం నిర్వహించాలని నిర్ణయం.
- కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పూర్తి వివరాలను ఈనెల 30 లోగా కమిషన్కు అందివ్వాలని కేబినెట్ నిర్ణయం.
- తెలంగాణ స్పోర్ట్స్ పాలసీకి ఆమోదం.
- తెలంగాణ రైజింగ్ 2047 విజన్ పాలసీ డాక్యుమెంట్ రూపొందించేందుకు ఆమోదం.
- డిసెంబరు 9న తెలంగాణ రైజింగ్ 2047 విజన్ పాలసీ ఆవిష్కరించాలని నిర్ణయం.
- సంగారెడ్డి జిల్లాలోని రెండు కొత్త మున్సిపాల్టీలు ఏర్పాటుకు ఆమోదం.- ఇస్నాపూర్ మున్సిపాలిటీ అప్గ్రేడ్కు మంత్రివర్గం ఆమోదం.

# బీజేపీని ఢీకొనే దమ్ము మా పార్టీకి మాత్రమే ఉంది

ఈ మేరకు తన అభిప్రాయాలను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ప్రభుత్వ అసమర్థ పాలనను ప్రశ్నించే ధైర్యం కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని షర్మిల పేర్కొన్నారు. "రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం హామీల అమలులో ఘోరంగా వైఫల్యం చెందింది. ప్రభుత్వ అసమర్థత పాలనపై గొంతు ఎత్తే ధైర్యం ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉంది" అని ఆమె తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. కేంద్రంలోని బీజేపీని ఎదుర్కొనే సత్తా కూడా కాంగ్రెస్ పార్టీకే ఉందని ఆమె వ్యాఖ్యానించారు. విభజన హామీల అమలు, రాజధాని నిర్మాణం, రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధన, పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడం వంటి కీలక అంశాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతాయని షర్మిల అన్నారు. "విభజన హామీలు నెరవేరాలన్నా, రాజధాని కట్టాలన్నా, రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్నా, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయాలన్నా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుంది" అని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు ఆమె దిశానిర్దేశం చేశారు. పార్టీలో సహజంగా ఉండే చిన్న చిన్న విభేదాలను పక్కనపెట్టి, ప్రజా సమస్యలపై అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఆమె స్పష్టం చేశారు.

# బాలికల ఉన్నత పాఠశాలలో వాటర్ కూలర్ అందజేసినారు.



మంథని ( ప్రశ్న న్యూస్) మున్సిపల్ పరిధిలోని బాలికల ఉన్నంత పాఠశాలలో విద్యార్థులకు. చల్లని తాగునీటిని అందించాలని ఉద్దేశంతో మంథనిలో హిందీ ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న శ్రీ లక్ష్మి 36వేల విలువచేసే వాటర్ కూలర్ ను బాలికల కోసం అందజేయడం జరిగింది బాలికల ఉన్నత పాఠశాలకు బహుకరించారు. జిల్లా పర్యవేక్షణ అధికారి పీఎం షేక్. ఈరోజు ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ సమస్యలపై స్పందించి తీర్చండి: వేల్పుల సంజయ్

**తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ**

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి వినతి**

**మంత్రిని ఘనంగా సన్మానించిన ఓయూ బహుజన విద్యార్థి సంఘాలు**



ఓయూ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మాత్యులుగా నియమించబడిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని సోమవారం బహుజన విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ వేల్పుల సంజయ్ ఆధ్వర్యంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి పుష్ప గుచ్ఛం ఇచ్చి , శాలువాతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు మాదిగ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో చోటు కల్పించాలని బహుజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేయడం జరిగిందని మంత్రి కి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సంఘం చేసిన పోరాటాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఓయూలో పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకపోవడం జరిగింది వాటి పరిష్కారానికి మంత్రి సానుకూలంగా స్పందించారు. ఆతరువాత మంత్రిని ఓయూ కు రావాలని ఆహ్వానిచడం జరిగిందన్నారు. అందుకు వారు సమయం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పెంట కృష్ణ, నాయకులు అభి, ప్రక్షాష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ ఉపాధ్యక్షులు సంగ స్వామి సేవాభావానికి సెల్యూట్

- శాత్రాజ్ పల్లి జెడ్పీ పాఠశాలకు రూ.50 వేల విలువైన రంగులు వితరణ
- పాఠశాల అభివృద్ధికి మద్దతుగా ముందుకొచ్చిన దాతలు
- హర్షం వ్యక్తం చేసిన విద్యార్థులు,అధ్యాపకులు



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ మున్సిపాలిటీలో విలీనమైన శాత్రాజ్ పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరగతి గదులకు పెయింటింగ్ (రంగులు) వేసేందుకు 1వ వార్డు మాజీ కౌన్సిలర్ సంగ హనుమవ్వ తో కలిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ సంగ స్వామి యాదవ్ సోమవారం తమ వంతు సహాయంగా రూ. 50 వేల విలువైన పెయింట్ అందజేశారు.పాఠశాల అభివృద్ధికి దోహదపడే దాతలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సి. హెచ్. జీవనజ్యోతి నేతృత్వంలో ఉపాధ్యాయ బృందం హృదయపూర్వకంగా అభినందించింది. ఈ సందర్భంగా విద్యార్థులు కూడా తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.పాఠశాలకు చేసిన ఈ విలువైన సాయంపై అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ పొన్నాల నరోజా హర్షం వ్యక్తం చేస్తూ, ఈ ప్రయత్నం ఇతర దాతలకు స్ఫూర్తి కలిగించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జీవనజ్యోతి మాట్లాడుతూ,"పిల్లల బంగారు భవిష్యత్తు కోసం మీరు చేసే ప్రతి సహాయం ఎంతో విలువైందని, ఇంకా పాఠశాలకు అవసరాలు ఉన్నాయని, ఎవరైనా సహకరించాలనుకుంటే దాతలు తమను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములవుతూ మరిన్ని దాతలు ముందుకు రావాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

# ప్రభుత్వ పాఠశాల బలోపేతం దిశగా ఉద్యమం

**- చందుర్తిలో ప్రైవేటు పాఠశాల వ్యాన్ల నిలుపుదల**



చందుర్తి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, చందుర్తి మండలం, బండపల్లి గ్రామంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న పాఠశాలలను బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు, గ్రామస్తులు కలిసికట్టుగా చర్యలు చేపట్టారు.సోమవారం ఉదయం గ్రామానికి వచ్చి విద్యార్థులను వేములవాడ, బావుసాయిపేట ప్రాంతాల్లోని ప్రైవేటు పాఠశాలలకు తీసుకెళ్లేందుకు వచ్చిన స్కూల్ వ్యాన్లను గ్రామ ఉపాధ్యాయులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని, అర్హత కలిగిన ఉపాధ్యాయులు పాఠాలు చెప్పుతున్నారని వివరించారు.ప్రధానోపాధ్యాయులు ఆనంద్ రెడ్డి, ఉపాధ్యాయుడు అనిల్ రావు నేతృత్వంలో ఈ చర్యలు జరిగాయి. విద్యా ప్రాధాన్యతను గుర్తించిన 25 మంది విద్యార్థులను అప్పటికప్పుడు ప్రభుత్వ పాఠశాలలో చేర్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కటకం మల్లేశం, గ్రామ నాయకులు మునీందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గ్రామస్థులను ప్రభుత్వ పాఠశాలను ఆదుకోవాలని, పిల్లలను ప్రభుత్వ విద్యా వ్యవస్థలో చేర్పించాలని వారు కోరారు.

# విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దడమంటే ఏంటో చెప్పాలే...

- ప్రశ్నించే వారిని వీధికుక్కలంటూ మాట్లాడటం అవివేకమే
- నడిబొడ్డున ఉన్న జేబీఎస్ స్కూల్‌ను ఎందుకు పూర్తి చేయట్లేదు
- మూడు సార్లు మంత్రి హోదాలో ఏం చేసిండో అర్థం చేసుకోవాలే
- జేఎన్‌టీయూ...ఐఐటీ కళాశాలల్లో మంథనికి కోటా ఉంటుందా.
- జేబీఎస్ స్కూలు మంత్రికి కనబడలేదా
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





మంథని ( ప్రశ్న న్యూస్) మంథని ప్రాంతాన్ని విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దుతామంటే ఏంటో మంత్రి జవాబు చెప్పాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రశ్నించారు. సోమవారం మంథని పట్టణంలో అసంపూర్తిగా నిలిచిపోయిన జేబీఎస్ బాలుర పాఠశాలను ఆయన సందర్శించి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల మంథనిలో ఓ ఐటీ కంపెనీ ఆఫీస్ ప్రారంభోత్సవం సందర్భంగా మంథని ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతాన్నివిజ్ఞాన కేంద్రంగా ముందుకు తీసుకెళ్లడమే నా అడుగు నా ఆలోచన అన్నాడని, పిచ్చికుక్కల్లా మొరిగే వాళ్ల కోసం కాదంటూ మాట్లాడాడని ఆయన తెలిపారు. మంథని ఎమ్మెల్యే మొదటిసారి ఎమ్మెల్యేగా అయినట్లు, ఇప్పటి వరకు ఎమ్మెల్యే పదవంటే తెలియనట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మంథని నియోజకవర్గంలో దాదాపు 80వేల మంది చైతన్యవంతులయ్యారని, అందులో 72వేల మంది తనకు ఓట్లు వేయగా బీజేపీ, బీఎస్పీలకు మిగతావాళ్లు ఓట్లు వేశారనే విషయాన్ని గుర్తించాలన్నారు. ప్రభుత్వాన్ని, పాలకులను ప్రశ్నించే వారిని వీధుకుక్కలంటూ మాట్లాడటం ఎమ్మెల్యే అవివేకానికి నిదర్శనమన్నారు. ఉన్నత విద్యావంతుడిగా మాజీ స్పీకర్ కొడుకై అలాంటి వాళ్లకే వర్తిస్తుందన్నారు. మంథని ఎమ్మెల్యే తన ఉపన్యాసాల్లో మంథనికి స్కూళ్లను, కళాశాలలను తీసుకొచ్చానని గొప్పలు చెప్పుకుంటున్నారని, మంథనికి తీసుకువచ్చిన జేఎన్‌టీయూ, ఐఐటీలతో మంథని విద్యార్థులకు ఏం ప్రయోజనం చేకూరుతుందని ఆలోచన చేయాలన్నారు. జేఎన్‌టీయూ, ఐఐటీల్లో కౌన్సిలింగ్ జరిగితే ఎక్కడెక్కడో విద్యార్థులు వచ్చి చదువుకుంటారే తప్ప మంథని విద్యార్థులకు ప్రత్యేక కోటా ఉంటుందా అని ఆయన ప్రశ్నించారు. మీకు మీ కుటుంబానికి ఓట్లు వేసిన మంథని బిడ్డలు వంద శాతం చదువుకునేది ఇలాంటి ఉండి ప్రతిపక్ష నాయకుడి ఇంట్లో గంజాయి పెట్టించి ఆ కుటుంబాన్ని నాశనం చేయాలని చూసిన వారిని ఎమంటారని ఆయన ప్రశ్నించారు. 20ఏండ్లు కాంగ్రెస్ పార్టీకి ఆ కుటుంబానికి సేవ చేసి అన్నం పెట్టిన కిషన్‌రెడ్డి ఇంట్లోనే గంజాయి పెట్టించాలనే ఆలోచన చేశారని, ప్రాథమిక పాఠశాలల్లోనే అని ఆయన అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా జేబీఎస్ స్కూల్‌కు బిల్డింగ్ మంజూరీ చేయించి నిర్మాణం పూర్తి చేయించామని, అయితే ఈ బిల్డింగ్‌కు రంగులు వేసి బాత్‌రూం, ప్రహరీ గోడను నిర్మించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడంలో మంథని ఎమ్మెల్యే విఫలం అయ్యారని అన్నారు. మంథని నడిబొడ్డున ఉన్న జేబీఎస్‌ను వినియోగంలోకి తీసుకురాలేని వాళ్లు ఈ ప్రాంతాన్ని విజ్ఞాన కేంద్రాలుగా ఎలా తీర్చిదిద్దుతారని ఆయన ప్రశ్నించారు. మంత్రిగా అయి 17నెలల కాలంలో రెండు అకాడమిక్ సంవత్సరాలు వచ్చాయని, ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలు ప్రారంభమై పది రోజులు గడుస్తున్నా కనీసం చర్యలు తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు.

గతంలో తాము తీసుకువచ్చిన అభివృద్ధి పనులనే పూర్తి చేయనోళ్లు ఇంకా ఏం అభివృద్ధి చేస్తరో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. ఇసుక, మట్టి దోపిడిపై ఉన్న శ్రద్ధను ఈ ప్రాంత పేద బిడ్డల చదువులపై చూపించాలని, డబ్బు సంచులతో వచ్చి మళ్లీ మంచోడు, చదువుకున్నోడనే ముసుగులో ప్రజలను మోసం చేయాలని చూస్తే సహించేది లేదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# అధైర్యపడవద్దు...ప్రభుత్వం అండగా ఉంది

- ప్రభుత్వ విప్: ఆది శ్రీనివాస్
- హన్మాజీపేట గ్రామంలో దగ్ధమైన ఇంటిని పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్





వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజీపేట గ్రామంలో సోమవారం ఉదయం జరిగిన అగ్నిప్రమాదంలో మాజీ సర్పంచ్ గొర్రె రాజవ్వ- మైసయ్యకు చెందిన ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సంఘటనా స్థలానికి చేరుకొని దగ్ధమైన ఇంటిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను బాధిత కుటుంబం వద్ద నుంచి తెలుసుకున్న ఆయన, సెస్ అధికారులు,జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి తక్షణ సాయంగా నష్టపరిహారం అందించాల్సిందిగా ఆదేశించారు. అలాగే బాధిత కుటుంబానికి నిత్యావసర వస్తువులు అందజేశారు.బాధితులకు ఉపశమనం కలిగించే విధంగా వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. "ఇలాంటి సంఘటనలు జరగడం బాధాకరం... ప్రభుత్వంగా మీకు అండగా నిలుస్తాం. అధైర్యపడవద్దు" అని బాధిత కుటుంబాన్ని ఓదార్చారు.

# ఘనంగా శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



నాచారం(ప్రశ్న న్యూస్) డా, శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా నాచారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు కొమ్మగల్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో బలిదాన్ దివస్ నిర్వహించారు. శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ నడిపించిన బాటలో బీజేపీ పయనిస్తుందన్నారు. శ్యాంప్రసాద్ ముఖర్జీ బీజేపీని స్థాపించడంతో నేడు దేశంలో సురక్షిత పాలనను బీజేపీ ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి రవినాయక్, జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి గోపాల్ గౌడ్, జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు రవికాంత్,డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు మల్కా ప్రకాష్, పాదం వెంకటేష్, చంద్రమౌళి,ఆనంద్, గుప్తా, ప్రతాప్ రెడ్డి, సాయి గౌడ్, రాజి రెడ్డి, వెంకట్ నాయక్, శ్రీధర్ రెడ్డి, గోపి, నవీన్ రెడ్డి, మంజుల వాణి, లావణ్య, వరలక్ష్మి, కల్పనా, ప్రవీణ్, వెంకటేశ్వలు తదితరులు పాల్గొన్నారు

# ఒకే జెండా... ఒకే రాజ్యాంగం లక్ష్యంగా జీవితాన్ని త్యాగం చేసిన మహానేత శ్యామా ప్రసాద్ ముఖర్జీ

- వేములవాడ భాజపా పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్
- భాజపా ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ స్మృతిదినోత్సవం



వేములవాడ,(ప్రశ్న న్యూస్) కేంద్ర,రాష్ట్ర బీజేపీ ఆదేశాల మేరకు వేములవాడ పట్టణ బీజేపీ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా స్మృతిదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ "ఒకే జెండా, ఒకే రాజ్యాంగం, ఒకే ప్రధాని" కోసం పోరాడిన మహానేత డాక్టర్ ముఖర్జీ త్యాగం వల్లే దేశ ఐక్యత సాధ్యమైందన్నారు. ఆర్టికల్ 370 రద్దుతో ఆయన కల నెరవేరిందని, బీజేపీ ప్రభుత్వం ఆయన ఆశయాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కిష్టస్వామి, రేగుల రాజ్ కుమార్, కట్కం శ్రీనివాస్, అన్నం నరసయ్య,మామిండ్ల లక్ష్మీరాజం,ముదాంశంకర్, గుంటి కనకయ్య,సగ్గు రాహుల్, కీసర యశ్వంత్ తదితరులు పాల్గొని ఘనంగా ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పించారు.

# వేములవాడ సెస్ నూతన ఏడీఈగా అనిల్ కుమార్ బాధ్యతలు స్వీకరణ



వేములవాడ, (ప్రశ్న న్యూస్) వేములవాడ సబ్ డివిజన్ సెస్ నూతన ఏడీఈ గా చిలుముల అనిల్ కుమార్ సోమవారం పట్టణంలోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న డి. శ్రీధర్ తంగళ్ళపల్లి సబ్ డివిజన్ కు బదిలీపై వెళ్లగా, జగిత్యాల నుంచి అనిల్ కుమార్ ఇక్కడికి వచ్చారు.ఈ సందర్భంగా సెస్ కార్యాలయ సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

# బల్కంపేట శ్రీ ఎల్లమ్మ కళ్యాణం సందర్బంగా అన్న ప్రసాధ వితరణకు ఏర్పాట్లు

**శ్రీరేణుకా ఎల్లమ్మ సేవా సమితి**



అమీర్ పేట్ (ప్రశ్నాన్యూస్) బల్కంపేట శ్రీఎల్లమ్మ తల్లి దేవాలయంలో జులై 1 న (మంగళవారం) అత్యంత వైభవోపేతంగా జరగనున్న అమ్మవారి కళ్యాణోత్తవ సందర్భంగా బల్కంపేట శ్రీఎల్లమ్మ సేవా సమితి ఆద్వర్యంలో నిర్వహించనున్న అన్న ప్రసాధ వితరణ కార్యక్రమంలో ముఖ్య అథితిగా పాల్గోన్నల్సిందిగా మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సేవా సమితి అధ్యక్షులు బొల్లిపాక నాగేష్ మర్యద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్బంగా బి. నాగేష్ మాట్లాడుతు ప్రతి సంవత్సరం ఆషాడమాస భోనాలకు ముందు అంగరంగ వైభవోపేతంగా నిర్వహించే శ్రీఎల్లమ్మ తల్లీ కళ్యానోత్సవ సందర్బంలో తమ సేవా సమితి ఆద్వర్యంలో అన్న ప్రసాధ వితరణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా కన్నుల పండగగా నిర్వహించే అమ్మవారి కళ్యానోత్సవ సందర్బంగా 50 వేలకు తగ్గకుండా భక్తులకు అన్న ప్రసాధ వితరణ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అమ్మవారి కళ్యానోత్సవంలో పాల్గోని అన్న ప్రసాధాన్ని స్వీకరించి అమ్మ కృపకు పాత్రులవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అమీర్ పేట్ డివిజన్ మాజీ కార్పోరేటర్ శేషుకుమారి, డివిజన్ అధ్యక్షులు ఎం. హనుమంతరావ్, అశోక్ యాధవ్, సంతోష్, మణికుమార్, వనం.శ్రీనివాస్, శ్రీ రేణుకా ఎల్లమ్మ సేవా సమితి ప్రతినిధులు ఆర్. సత్యనారాయణ, వెంకటేష్ యాదవ్, దుర్గాప్రసాద్, బొడ్డుపల్లి రమేష్ తదితరులు పాల్గోన్నారు.

# ముఖ్య నేతల సమావేశం

**- ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు**



ఉప్పల్(ప్రశ్న న్యూస్) మల్కాజ్గిరిమేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్.ఎఫ్ నూతన గ్రామ కమిటీల నిర్మాణం, ముప్పై యేండ్ల ఉద్యమ ప్రస్థానం, సాధించిన విజయాలు, 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల గురించి మల్కాజ్గిరి మేడ్చల్ జిల్లా నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అంజి మాదిగ ఆధ్వర్యంలో ముఖ్య నేతల సమావేశంలోముఖ్య అతిధిగా హాజరైన జాతీయ నాయకులు మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ కేశపాగ రాంచందర్ మాదిగ ఎంఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుఈ సందర్భంగా మాట్లాడుతూ సంస్థాగత నిర్మాణం కోసం పని విభజన చేసుకుని మంద కృష్ణ మాదిగ ఆదేశాలు అమలు చెయ్యాలని యువతరాన్ని ఎమ్మార్పీఎస్ లో భాగస్వామ్యం చెయ్యాలని సమాజం లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం నాయకత్వం వహించడానికి సిద్ధపడాలని జులై 07 తారీఖున ఆవిర్భావ దినోత్సవాన్ని పెద్దఎత్తున పండుగ వాతావరణం తలపించేలా నిర్వహించాలనీ మల్లాపూర్ ఎన్టీఆర్ నగర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షునిగా దేవనూరి అజయ్,జనరల్ సెక్రెటరీగా మొద్దు రాజ కుమార్, వైస్ ప్రెసిడెంట్ గా దయానంద్,యాదగిరి ,ఆనంద్ ,ట్రెజర్ గా జానీ ఆర్గనైజర్ ఎల్లయ్య బ్రహ్మ వెంకట్ జాయింట్ సెక్రెటరీగా ప్రసాద్ హరి కృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది.

## నా పేరుతో అక్రమాలకు...బెదిరింపులకు పాల్పడితే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది

**- చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే : డాక్టర్ మేడిపల్లి సత్యం**

**- విద్యుత్ శాఖ ఏ.ఈ.తో సంభాషణలో ఎమ్మెల్యే పేరు ప్రయోగం**

**- ఇద్దరితో తనకు సంబంధం లేదంటూ ఎమ్మెల్యే సత్యం స్పష్టం**



**గంగాధర,(ప్రశ్న న్యూస్)** "నా పేరుతో అక్రమాలకు, బెదిరింపులకు ఎవరైనా పాల్పడితే సహించను. చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటా" అని చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం పేర్కొన్నట్లు సమాచారం.గంగాధర మండలంలోని కోట్ల నర్సింహులపల్లికి చెందిన ఇద్దరు వ్యక్తులు,విద్యుత్ శాఖ ఏ.ఈ.తో సంభాషణలో ఎమ్మెల్యే పేరు ప్రస్తావించినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, "ఆ ఇద్దరితో నాకు ఎలాంటి సంబంధం లేదు. నా పేరును ఎవ్వరూ దుర్వినియోగం చేయకూడదు" అంటూ చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ కి విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలుస్తోంది.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ సందర్భంగా మాట్లాడుతూ,"నా పేరు వాడుతూ అక్రమాలకు పాల్పడినా, అధికారులపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలు చేసినా శ్రేయస్కరం కావని, ఇటువంటి చర్యలను ఖచ్చితంగా ఉపేక్షించబోను," అని వ్యాఖ్యానించినట్లు సమాచారం.

## శ్రీకాళహస్తిలో పిసిసి అధ్యక్షురాలు

# వైయస్ షర్మిలా రెడ్డి



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో ప్రజల పక్షాన పోరాటం చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, మిగిలిన పార్టీలు బిజెపికి గులాం చేస్తున్నాయని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు డాక్టర్ వైయస్ షర్మిలా రెడ్డి దుయ్యబట్టారు.మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అరాచక సైకోతనానికి ఆయన కారు కింద వ్యక్తి దుర్మరణ ఘటనే నిదర్శనమని షర్మిల ధ్వజమెత్తారు.రాష్ట్రంలో భవిష్యత్తులో జగన్మోహన్ రెడ్డి బలపరదర్శన శవ రాజకీయాల కార్యక్రమాలకు అనుమతి ఇవ్వరాదని షర్మిల రెడ్డి డిమాండ్ చేశారు. తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా శ్రీకాళహస్తికి విచ్చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు డాక్టర్ వైఎస్ షర్మిలారెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు.స్థానిక నంది సర్కిల్ నుంచి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలికి కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికి బైక్ ర్యాలీతో పట్టణంలో ర్యాలీ చేస్తూ సభ వేదిక కు తీసుకువచ్చారు. ర్యాలీలో వస్తూ మార్గంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పుష్పమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల పక్షాన పోరాటం చేస్తుంది ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, టిడిపి జనసేన ఎన్ డి ఏ కూటమిలో చేరి మద్దతు పలుకుతుంటే, మోడీ దత్తపుత్రుడుగా జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. వీళ్ళకి ప్రజా సమస్యల కన్నా రాష్ట్ర అభివృద్ధి కన్నా మోడీని మోయడమే మిన్నగా మారిందని దుయ్యబట్టారు.రాష్ట్రానికి గత 11 నెలలుగా ప్రధాని నరేంద్ర మోడీ వెన్నుపోటు పొడుస్తుంటే ఈ పార్టీలు మోడీకి గులాం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. జగన్మోహన్ రెడ్డి బెట్టింగ్ లో ప్రాణాలు పోగొట్టుకున్న వ్యక్తి విగ్రహ ఆవిష్కరణ పేరుతో బలప్రదక్షిణ చేస్తూ తన కార్యకర్త కారు కింద పడి ఓ వ్యక్తి దుర్మరణం చెందిన కనీసం మానవత్వం లేని విధంగా వ్యవహరించి తన సైకో తనాన్ని చాటుకున్నాడని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి ఏనాడు బయట కనబడలేదని అధికారం పోగానే డబ్బు విరజల్లుతూ బల ప్రదర్శన పేరిటా శవ రాజకీయాలు చేస్తుంటే ఎందుకు అనుమతులు ఇస్తున్నారని ప్రశ్నించారు. భవిష్యత్తులో రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి బల ప్రదర్శన శవ రాజకీయాలకు అనుమతులు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగన్ కారు కింద పడి వ్యక్తి దుర్మరణం చెందిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి,భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని షర్మిల రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దామోదర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బాల గురువం బాబు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ తీరుపై సర్వత్రా విమర్శలు

**- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు - చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్**







శేర్లింగంపల్లి(ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని శ్రీరాం నగర్ కాలనీలో ఉన్న మెయిన్ రోడ్ కమర్షియల్ 258 నెంబర్ గల ప్లాట్‌లో నిబంధలనకు విరుద్ధంగా అదనపు అంతస్తు నిర్మాణం కొనసాగుతున్నది. ఎలాంటి అనుమతులు లేకుండా ఈ వ్యవహారం జరుగుతున్నా సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోందనడంలో ఏమాత్రం సందేహం లేదు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులే అక్రమార్కులకు వంత పాడడంపై పలువురు స్థానికులు తీవ్రంగా మండిపడుతున్నారు. చట్టం ఎవరికీ చుట్టం కాకూడదని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గతంలో నిర్మాణం ఆపి శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని శ్రీరాం నగర్ కాలనీలో ఉన్న 258 నెంబర్ గల ప్లాట్‌లో నిర్మాస్తున్న అదనపు అంతస్తు నిర్మాణాన్ని గతంలో అధికారులు నిలిపి వేశారు. స్లాబ్ పనులు జరుగుతుండగా అధికారులు పనులు ఆపి వేశారు. గత 15 రోజుల కింద ఈఘటన జరుగగా. ప్రస్తుతం మళ్లీ నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో స్థానికులు అవాక్కాయ్యారు. అమ్యామ్యాలకు తావివ్వమని చెప్పుకొస్తున్న అధికారుల తీరుపై తీవ్రంగా మండిపడుతున్నారు. ఒకరి ఒక న్యాయం ఇంకొకరికి ఇంకో న్యాయమా అని ప్రశ్నిస్తున్నారు. అదనపు అంతస్తు నిర్మాణం కొనసాగుతున్న కింద ఫ్లోర్‌లో హాలో కిడ్స్ స్కూల్‌ను నిర్వహిస్తున్నారు. పనులు ప్రమాదకంగా జరుగుతందడంతో స్కూల్ విద్యార్థులు ప్రమాదపుటంచున పాఠశాలకు వస్తున్నారని, వారికి బద్రత కరువైందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### చర్యలు తీసుకోవాలి

నిబంధలనకు విర్ధుంగా అనుమతులు లేకుండా అదనపు అంతస్తు నిర్మాణం చేపడుతున్న వారిపై చర్యలు తాసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. యథేశ్చగా నిర్మాణాలు జరుగుతన్నా సంబంధిత అధికారులు మొద్దు నిద్రలో ఉండడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తాసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కేంద్ర ప్రభుత్వం విత్తన చట్టాన్ని తీసుకురావాలి

# ఏఐకేఎంఎస్ డిమాండ్



**నిజామాబాద్(ప్రశ్న న్యూస్)** తేదీ 23-06-2025 ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ రేట్ ముందు ధర్నా, అనంతరం కలెక్టర్ కి మెమోరండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు ఆకుల పాపయ్య మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం విత్తన చట్టాన్ని తీసుకరావాలని అన్నారు. జిల్లాలో కర్రీఫ్ సీజన్ ప్రారంభమైనది. రైతుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చొరవ చూపాలి. రైతుకు ఈ సీజన్ లో విత్తనం ముఖ్యమైనది. ఈనాటికి ప్రభుత్వం మూడు శాతం విత్తనాలను మాత్రమే సప్లై చేస్తే ప్రైవేట్ విత్తన కంపెనీలే విత్తనాలను అందించే దాంట్లో పై చేయిగా ఉంది. వారిచ్చే విత్తనాలు నకిలీ విత్తనాల వల్ల రైతులు తీవ్ర నష్టాలకు గురై లక్షల రూపాయలు నష్టపోతున్నారు. ప్రభుత్వం విత్తనం చట్టం తీసుకురావాలి అని వరన్నారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించాలి. తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా రైతులకు సరిపడా విత్తనాలను నాణ్యమైన అందించాలి ప్రభుత్వం తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థకు ఇవ్వాల్సిన 450 కోట్ల రూపాయలు అందించి ఆ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలి వరన్నారు. ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతు రైతులకు ఈ సీజన్కు ప్రభుత్వం 18% రుణాలు అందించాలంటే కేవలం 12 శాతం కూడా రైతు బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వకపోవడంతో, వారు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు అని అన్నారు. అసలు బ్యాంకర్లు రైతులను అప్పు ఎగ్గొట్టే వారిగా నేరస్తులుగా చూస్తున్నారు అని వరన్నారు. అన్నం పెట్టే రైతును అవమానించడం ఇది సరికాదన్నారు. కచ్చితంగా 18% రుణాలు అందించి వారికి అండగా ఉండాలని వారన్నారు. ఈ జిల్లాలో మూతపడిన చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. రైతులను మోసం చేస్తుంది. ఎన్ఎస్ఎఫ్ తో పాటు ఎన్ సి ఎస్ ఎఫ్ సారాంపూర్ చక్కెర ఫ్యాక్టరీ తెరిపించాలి. దాన్ని బెల్లం కేంద్రంగా మార్చి ప్రభుత్వమే నడిపించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంచిప్ప ప్రాజెక్టు 21 ప్యాకేజీ పనులు 60% పూర్తయినవి గడుకోలు సెగ్మెంట్ ద్వారా 80,000 వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని, గత రబిలో రైతులు వేసుకున్న పొలాలకు నీళ్లు అందక ఎండిపోయాయని వరన్నారు. ఈ మధ్యన ఇరిగేషన్ అధికారులు 20000 ఎకరాలకు నీళ్లు ఇస్తామని రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని వరన్నారు. 21వ ప్యాకేజీ పనులు పూర్తిచేసి 80,000 ఎకరాలకు నీళ్లు ఇచ్చి రైతులను ఆదుకోవాలి. ప్రభుత్వం ఎరువులను అందించడంలో గందరగోళంగా సాగుతోంది లిక్విడ్ ఎరువుల పట్ల నానో యూరియా నానో 2020 రైతులకు అవగాహన లేదు యూరియా కొరత ఏర్పడుతుందని దీని వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని, ఈ జిల్లాలో సరిపడా ఎరువులను తెప్పించి రైతులకు సప్లై చేసి వారికి భరోసా ఇచ్చే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు ప్రయత్నించాలని వరన్నారు. ఆత్మకు వస్తున్న విధులు ద్వారా రైతులకు అవగాహన తరగతులు నిర్వహించాలి అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి డిశేటి సాయరెడ్డి, ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అగ్గు ఎరన్న, బి సాయిలు,దేవస్వామి, శ్రీనివాస్ రెడ్డి,దేవన్న,గోపాల్, కొట్టె గంగాధర్,బుచ్చన్న, సాయినాథ్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ తత్త్వశాస్త్రానికి మార్గదర్శక దీపస్తంభాలు

భారతీయ తత్వశాస్త్రం, వేదాంత సిద్ధాంతం, సంస్కృత సాహిత్య పరిష్కారానికి తన జీవితాన్నే అంకితం చేసుకున్న మహా మనిషి పుల్లెల శ్రీరామ చంద్రుడు (అక్టోబరు 24, 1927 – జూన్ 24, 2015). 20వ శతాబ్దపు భారతీయ పండిత లోకంలో ఆయన ఒక వెలుగొందిన నక్షత్రంగా నిలిచారు. సంస్కృత భాష పట్ల అపారమైన ప్రేమ, వేదాల మీద లోతైన అవగాహన, తత్త్వ గ్రంథాలపై నిబద్ధత, విశ్లేషణ సామర్థ్యం ఆయన్ను ఋషి సమానంగా చేసి మానవ సంస్కృతిలో అమర చరిత్రగా నిలిపాయి. ఆయన జీవితం ఒక నిరంతర విజ్ఞానాధ్యయన ప్రయాణం. జీవన ధ్యేయంగా సంస్కృతం, తత్త్వ చింతనను స్వీకరించి, అన్వేషణను, అధ్యయనాన్ని, బోధనను త్రిబంధంగా మలిచిన వారిలో పుల్లెల ప్రథమ శ్రేణిలో నిలిచారు. పాండిత్యంలో, వ్యాస రచనలో, ఉపనిషత్ వ్యాఖ్యానంలో, వేదాంత విశ్లేషణలో ఆయనకు సమకాలీనుల్లో సాటి లేరు. ఆయన పదునైన తత్త్వ దృష్టి, సారగ్రాహిత్యం, భాషా పటిమ ఆయన రచనల్లో ప్రతిఫలించి, భక్తజన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయి. 1927 అక్టోబరు 24న తూర్పుగోదావరి జిల్లా ఐనవోలు మండలం ఇందుపల్లి గ్రామంలో పుల్లెల సత్యనారాయణ శాస్త్రి, సత్యవతి దంపతులకు జన్మించిన శ్రీరామ చంద్రుడు చిన్ననాటి నుంచే పాండిత్య వాతావరణంలో ఎదిగారు. తండ్రి వద్దే పంచ కావ్యాలు, నైషధం, అనర్ఘ రాఘవం వంటి ప్రాచీన కావ్యాలను, సిద్ధాంత కౌముదిని అధ్యయనం చేశారు. ఆయన విద్యారంభం నరేంద్రపురం లోని సంస్కృత పాఠశాలలో మొదలై మైలాపూర్ సంస్కృత కళాశాలలో వేదాంత శిరోమణి విద్యతో పరిపుష్టి చెందింది. ఆంగ్ల భాషను వి.వెంకటాచలం అనే సహపాఠి వద్ద నేర్చుకొని, హిందీలో విశారదగా ఉత్తీర్ణులై మలికిపురం హైస్కూలులో హిందీ పండితుడిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. విద్య పట్ల ఉన్న అసాధారణ అభిరుచి ఆయనను అనేక విశ్వ విద్యాలయాల దాకా తీసుకెళ్లింది. బెనారస్ హిందూ యూనివర్సిటీలో అలంకార శాస్త్రంలో ఎం.ఎ., ఆంగ్లంలో ఎం.ఎ., హిందీలో ఎం.ఎ. పూర్తి చేశారు. 1966లో ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి పీహెచ్.డి పొందారు. అనే అంశంపై చేసిన పరిశోధన ఆయన్ను తత్త్వ సాహిత్యంలో అధ్యయన శ్రేణి లోనూ, విశ్లేషణా దృష్టి లోనూ అగ్రగామిగా నిలిపింది. ఉద్యోగ జీవితంలో మలికిపురం నుండి అమలాపురం, వరంగల్, హైదరాబాద్, తిరుపతి వరకు వివిధ కళాశాలల్లో సంస్కృత పండితునిగా, లెక్చరర్‌గా, ప్రొఫెసర్‌గా సేవలందించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో సంస్కృత విభాగ అధిపతిగా, సంస్కృత అకాడెమీ డైరెక్టర్‌గా, సురభారతి సమితి కార్యదర్శిగా, ఉపాధ్యక్షునిగా పలు బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన బోధనా శైలి లోతైన తత్త్వాన్ని సరళంగా వివరిస్తూ, శిష్యులకు ఆధ్యాత్మిక అధ్యయనంలో ఆరాటాన్ని కలిగించేదిగా ఉండేది. ఆయన రచనలు భారతీయ తత్త్వ శాస్త్రానికి మార్గదర్శక దీప స్తంభాలు. ఉపనిషత్తులపై ఆయన చేసిన వ్యాఖ్యానాలు – ఐతరేయ, కేన, కఠ, మాండూక్య, ఇశావాస్య, శ్వేతాశ్వతర, బృహదారణ్యక – విశ్లేషణా దృష్టిలో, భాషా నైపుణ్యంలో, తత్త్వనిష్ఠలో అత్యున్నతంగా నిలిచాయి. వేదాంత ప్రసారం కోసం రాసిన శంకర విజయం, ఉపనిషత్తుల సారం, శ్రీరామకృష్ణ పరమహంస చరితం, భగవద్గీత భావ దీపిక, వేదాంత దర్శనం, భారతీయ తత్త్వశాస్త్ర పరిచయం వంటి గ్రంథాలు ఆధ్యాత్మిక విభూతుల దృష్టికీ, సాధారణ పాఠకుల ప్రశ్నలకూ సమాధానాలుగా నిలిచాయి. బ్రహ్మసూత్ర శంకర భాష్యానికి తెలుగులో వ్యాఖ్యానం, భరతముని నాట్య శాస్త్రానికి తెలుగు వ్యాఖ్యానం, మహాభారత. సార సంగ్రహం" తో పాటు, శ్రీ వాల్మీకి రామాయణము (అనువాదం – 10 సంపుటాలు), అలంకార శాస్త్రంలో 16 గ్రంథాలకు తెలుగులో వ్యాఖ్యానం వ్రాసిన ఏకైక పండితులు పుల్లెల. తమ పదునాలుగవ యేట నుండి రచనలు చేయడం ప్రారంభించారు. తెలుగు, సంస్కృత, ఆంగ్ల భాషలలో 200లకు పైగా పుస్తకాలను వెలువరించారు. ఆయన భాషాశైలి శాస్త్రీయంగా ఉండి కూడా అర్థవంతంగా ఉంటుంది. సంస్కృతం, తెలుగు, ఆంగ్లం భాషల్లో సమానమైన పట్టు కలిగిన పుల్లెల శ్రీరామ చంద్రుడు మల్టీ లింగ్వల్ స్కాలర్‌గా అంతర్జా తీయంగా గుర్తింపు పొందారు. భాషల మధ్య మాధుర్యాన్ని, తత్త్వాల మధ్య అన్వయాన్ని, భావాల మధ్య సంస్కారాన్ని నిర్మించిన తత్త్వవేత్త ఆయన. ఆయనకు భారత ప్రభుత్వం 2011లో పద్మశ్రీ పురస్కారం ప్రకటించింది. కేంద్ర సాహిత్య అకాడెమీ నుండి ఉత్తమ అనువాద పురస్కారం (1996), ఉత్తమ సాహితీ విమర్శ పురస్కారం (2002) లభించాయి. బిర్లా ఫౌండేషన్ వాచస్పతి పురస్కారం (2004), మహామహోపాధ్యాయ బిరుదు, తెలుగు విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్ (2011), కేంద్ర రాష్ట్రీయ సంస్కృత సంస్థాన్ గౌరవ డి.లిట్ (2013), సి.పి. బ్రౌన్ అకాడమీ తెలుగు భాషా పురస్కారం (2011) తదితర ఎన్నో అవార్డులతో ఆయన్ను సత్కరించారు. రాష్ట్రపతి పురస్కారం, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల విశిష్ట సత్కారాలు ఆయన సేవలకు గౌరవ సూచకాలు. విద్యార్థులపై ఆయనకున్న మక్కువ, ఉపాధ్యాయ ధర్మంపై ఆయనకున్న నిబద్ధత ఆయనను గౌరవప్రదమైన గురువుగా మార్చాయి. పరిశోధన పరంగా విద్యార్థులకు సహకరించడంలో ఆయన చిరస్థాయిగా గుర్తింపు పొందారు. జ్ఞానాన్ని వితరణగా పరిగణించి, అధ్యయనాన్ని సాధనగా స్వీకరించి, తన శిష్య బృందానికి దారి దీపంగా నిలిచారు. శిష్యులు ఆయనకు కనకాభిషేకం చేసి, తన తత్త్వ ప్రయాణానికి అక్షర సాక్ష్యం ఇచ్చారు.ఆయన చివరి రోజుల్లో అనారోగ్యంతో బాధ పడుతూ, 2015 జూన్ 24న హైదరాబాద్ బంజారా. హిల్స్‌లోని స్టార్ హాస్పిటల్‌లో తుదిశ్వాస విడిచారు. భారతీయ తత్త్వ విజ్ఞానానికి జీవ రూపం ఇచ్చిన పుల్లెల శ్రీరామ చంద్రుడు, తన జీవితాన్ని ధర్మ సిద్ధాంతానికి, వేదాంత ప్రచారానికి అంకితం చేశారు. ఆయన రచనలు, బోధనలు, జీవన ఆదర్శం భావితరాలకు బోధనా చరిత్రగా నిలిచిపోతాయి. పుల్లెల శ్రీరామ చంద్రుడి జీవితకథ, భారతీయ ఆధ్యాత్మిక విజ్ఞాన సముపార్జనకు వెలకట్టలేని సంపద. భావితరాల్ని ప్రభావితం చేసే ఆయన సాహిత్య ప్రస్థానం, తపస్సుతో కూడిన పాండిత్యం, నిరంతర అధ్యయన సంకల్పం భారతీయ సంస్కృతిని, తత్త్వ దృష్టిని పదిలంగా నిలిపే శాశ్వత దీపం. అలాంటి మహానుభావుని వర్ధంతి (జూన్ 24) రోజున మనం ఆయనకు జ్ఞాపకార్థాంజలి ఘటించాల్సిందే.



# తెలుగు అమ్మాయిలకు 20 పర్సంటే

తెలుగు సినిమాల్లో తెలుగు అమ్మాయిలకు సరైన ప్రాధాన్యం ఉండదని.. వారికి ఆశించిన అవకాశాలు దక్కవనే కంప్లైంట్ ఈనాటిది కాదు. ఈ అభిప్రాయాన్ని తప్పు అని కూడా చెప్పలేం. ఇక్కడ స్టార్ హోదా సంపాదించిన హీరోయిన్లు చాలా తక్కువమందే కనిపిస్తారు. రాను రాను అలాంటి వారి సంఖ్య తగ్గిపోతోంది. తెలుగు అమ్మాయిలకు అవకాశాలు వచ్చినా.. అవి చిన్న, మిడ్ రేంజ్ సినిమాలే అయి ఉంటాయి. ఎక్కువగా క్యారెక్టర్ రోల్స్‌కే వాళ్లను తీసుకుంటూ ఉంటారు. ఈ తరంలో హీరోయిన్‌గా తనదైన ముద్ర వేయడానికి ప్రయత్నిస్తున్న అనన్య నాగళ్లకు సైతం చాలా వరకు చిన్న సినిమాల్లోనే అవకాశాలు దక్కాయి. ఆమె కష్టం మీద టాలీవుడ్లో నెట్టుకొస్తోంది. ఈ నేపథ్యంలోనే తెలుగు అమ్మాయిలకు టాలీవుడ్లో సరైన ప్రాధాన్యం లేకపోవడంపై ఒక ఇంటర్వ్యూలో ఆవేదన స్వరాన్ని వినిపించింది అనన్య. తెలుగు చిత్రాల్లో హీరోయిన్లకు ఉన్న మొత్తం అవకాశాల్లో తెలుగు అమ్మాయిలకు కేవలం 20 శాతం మాత్రమే దక్కుతాయని, ఇది కఠోర వాస్తవం అని అనన్య చెప్పింది. ఈ 20 శాతం అవకాశాల కోసమే తన లాంటి వాళ్లు పదేళ్ల నుంచి కొట్టుకుంటున్నారని ఆమె వ్యాఖ్యానించింది. మిగతా 80 శాతం అవకాశాలు పర భాషా హీరోయిన్లకే ఇస్తున్నారని.. వాళ్లకు ఇక్కడ మంచి డిమాండ్ ఉందని ఆమె పేర్కొంది. ఇక్కడ ఛాన్సులు లేవు కాబట్టి వేరే భాషల్లో వెళ్లి ప్రయత్నిద్దాం అని చూస్తే.. తమిళం, మలయాళం, కన్నడ, హిందీ ఇలా ఎక్కడ చూసినా.. వాళ్ల ఇండస్ట్రీల్లో 80 శాతం అవకాశాలు సొంత భాషకు చెందిన అమ్మాయిలకే ఇస్తున్నారని.. 20 శాతం మాత్రమే పర భాషా హీరోయిన్లకు దక్కుతాయని ఆమె అంది. ఒక్క తెలుగులో మాత్రమే దీనికి భిన్నమైన పరిస్థితులు ఉన్నాయని.. ఇక్కడ సరైన సపోర్ట్ సిస్టం లేదని అనన్య ఆవేదన వ్యక్తం చేసింది. ఇలాంటి పరిస్థితుల్లోనూ ఇక్కడ నిలబడి పోరాడుతున్నారంటే తెలుగు హీరోయిన్లకు ఎంతో గట్స్ ఉండాలని%ా% అది సామాన్యమైన విషయం కాదని ఆమె పేర్కొంది. తాను హీరోయిన్ కావడానికి పడ్డ కష్టాల గురించి కూడా అనన్య గతంలో చాలా ఆవేదన వ్యక్తం చేసింది. ఎన్నో ఇబ్బందులను తట్టుకుని తాను ఇండస్ట్రీలోకి వచ్చినా.. తన గురించి చుట్టుపక్కల వాళ్లు అన్న మాటలతో తల్లిదండ్రులు ఎంతో బాధ పడ్డట్లు ఆమె గతంలో ఆవేదన వ్యక్తం చేసింది.

# పరీక్ష మొదలెట్టిన కుబేర



ఈ మధ్య బ్లాక్ బస్టర్ టాక్ వచ్చిన సినిమాలు సైతం వీక్ డేస్ మొదలుకాగానే స్ట్రగుల్ కావడం చూస్తున్నాం. హిట్ 3 ది థర్డ్ కేస్ దీనికి మంచి ఉదాహరణ. నాలుగు రోజులు భీకరంగా వసూళ్లు రాబట్టాక ఉన్నట్టుండి స్లో అయిపోవడం ట్రేడ్ ని ఆశ్చర్యపరిచింది. తర్వాత బ్రేక్ ఈవెన్, లాభాలు వచ్చిన మాట వాస్తవమే కానీ కొన్ని ఏరియాల్లో నష్టం తప్పలేదనే టాక్ కూడా ఉంది. ఇదిలా ఉండగా కుబేరకు సైతం అలాంటి పరిస్థితి ఎదురవ్వచ్చనే అనుమానం ఇండస్ట్రీ వర్గాల్లో లేకపోలేదు. ఎందుకంటే ఇది పండగ సీజన్ కాదు. వేసవి సెలవులు అయిపోయాయి. స్కూళ్ళు, కాలేజీలు అన్నీ తెరుచుకున్నాయి. కాబట్టి డౌట్ రావడం సహజం.రిలీఫ్ ఏంటంటే కుబేరకు ఆ టెన్షన్ అక్కర్లేదు. ఎందుకంటే బుక్ మై షోలో గంటకు సగటున 4 వేలకు పైగా టికెట్లు అమ్ముడుపోతున్నాయి. మామూలుగా మండే రోజు ఇంత నెంబర్ కనిపించడం అరుదు. అందులోనూ కుబేర కమర్షియల్ మూవీ కాదు. మాస్ ని టార్గెట్ చేసుకున్నది అసలే కాదు. మసాలా పాటలున్న రెగ్యులర్ చిత్రం కాదు. పైగా ఫ్యామిలీ ఆడియన్స్ కోరుకునే ఎంటర్ టైన్మెంట్ కూడా లేదు. అలాంటప్పుడు కుబేర నెమ్మదిస్తుందనే భావన కలగడం మామూలే. కానీ ట్రెండ్ చూస్తుంటే బయ్యర్లు నిశ్చింతగా ఉండొచ్చు అనిపిస్తుంది. ముఖ్యంగా ఏ సెంటర్స్ స్పందన భారీ ఎత్తున కనిపిస్తోంది. రెండు రోజులకు యాభై కోట్లకు పైగా గ్రాస్ దాటేసిన కుబేర ఆదివారం సైతం పెద్ద సంఖ్యలే రాబట్టింది. ఇంకా అఫీషియల్ గా ప్రకటించాల్సి ఉంది. నిన్న చిరంజీవి అతిథిగా జరిగిన సక్సెస్ మీట్ కు మంచి స్పందన కనిపిస్తోంది. ఎటొచ్చి తమిళంలో స్టడీగా ఉండలేకపోవడం నిర్మాతల కోణంలో కీలకం కానుంది,. తెలుగు ఆడియన్స్ రిసీవ్ చేసుకున్నంతగా తమిళ ప్రేక్షకులు కుబేరని ఓన్ చేసుకోలేదని వసూళ్ల మధ్య వ్యత్యాసం స్పష్టం చేస్తోంది. జూన్ 27 కన్నప్ప వస్తున్నాడు. దీని ప్రభావం ఉంటుంది కాబట్టి ఆలోగా కుబేర వీలైనంత ఎక్కువ రాబట్టుకోవాలి. తర్వాత కన్నప్ప టాక్ ని బట్టి హెచ్చుతగ్గులు ఉంటాయి.



# ‘పుట్టగానే బ్రహ్మ ముడి పెట్టెరో..’



అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్న చిత్రం ‘ఘాటి’. ఈ చిత్రాన్ని యువీ క్రియేషన్స్ సమర్పిస్తుంది. రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి నిర్మిస్తున్నారు. ఈ సినిమా జూలై 11న రిలీజ్ కానుంది. మేకర్స్ తాజాగా జానపద ఊపుతో నిండిన పాట ‘సైలోరే’ సాంగ్‌ని విడుదల చేశారు. ఇది ఓ ఎనర్జిటిక్ బ్లాస్టర్‌లా ఉంది. ప్రకృతి సౌందర్యంతో నిండిన అడవులను నేపథ్యంగా చేసుకున్న ఈ ఫోక్ వెడ్డింగ్ యాంథమ్‌లో లీడ్ పెయిర్ ఉత్సవంగా కనిపించి ప్రేక్షకులను అలరించారు. అనుష్క, విక్రమ్ కొత్తగా పెళ్లి అయిన జంటగా సంగీతం, నృత్యం, సాంస్కృతిక వెలుగులతో చుట్టూ ఉంటూ అడవిని రంగుల విందుగా, మేళా తాళాలతో, భావోద్వేగాలతో నింపారు. నాగవెల్లి విద్యాసాగర్ స్వరపరిచిన ఈ మనసును తాకే పాట జానపదపు స్వరాలను భావోద్వేగాలకు మిళితం చేస్తూ అద్భుతంగా ఉంది. కృష్ణ రాసిన సాహిత్యం హుషారుగా ఉంది. లిప్సిక భాష్యం, సాగర్ నాగవెల్లి, సోనీ కోమండూరి ఆలపించిన ఈ పాట ఉత్సవాన్ని మరింత పెంచింది. రాజు సుందరం కోరియోగ్రఫీ అద్భుతంగా ఉంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ, హిందీ భాషలలో పాన్ ఇండియా వైడ్‌గా ఈ సినిమా విడుదల కానుంది అని చిత్ర యూనిట్ తెలిపింది. అనుష్క శెట్టి, విక్రమ్ ప్రభు జంటగా నటించిన ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: క్రిష్ జాగర్లమూడి, డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ: మనోజ్ రెడ్డి కాటసాని, ఆర్ట్ డైరెక్టర్: తోట తరణి, సంగీతం: నాగవెల్లి విద్యా సాగర్, డైలాగ్స్: సాయి మాధవ్ బుర్రా, కథ: చింతకింది శ్రీనివాసరావు.



# మెగాస్టార్ మార్కు ట్విస్టులు

కుబేర సక్సెస్ మీట్ లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది ముఖ్యఅతిథిగా వచ్చిన మెగాస్టార్ చిరంజీవి. ఇలాంటి బోలెడు వేడుకల్లో ఆయన భాగం పంచుకోడం, టీమ్ ను మెచ్చుకుంటూ పొగడ్తలు గుప్పించడం మామూలే కానీ ఇవాళ మాత్రం కొన్ని ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన విషయాలున్నాయి. దీపక్ గా కుబేరలో నటించడం ద్వారా నాగార్జున తనకు స్ఫూర్తిగా నిలిచాడని, భవిష్యత్తులో ఇలాంటి క్యారెక్టర్లు లేదా వెబ్ మూవీస్ చేయాల్సి వస్తే తాను కూడా సిద్ధంగా ఉంటాననే రీతిలో సిగ్నల్ ఇవ్వడం అభిమానులను ఆశ్చర్యపరిచింది. ఇలా అన్నానని నేరుగా ఉదయం ఇంటికి రావొద్దంటూ నిర్మాతలను ఉద్దేశించి చెప్పడం పేలింది. ఇక ప్రొడ్యూసర్ సునీల్ నారంగ్ గురించి వాళ్ళ కుటుంబంతో తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

నైజామ్ లో ఒకప్పుడు వీళ్ళ డిస్ట్రిబ్యూషన్ ద్వారా తన సినిమాలు ఆడి గొప్ప లాభాలు ఇచ్చాయని, తర్వాత అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్ ద్వారా పంపిణి మొదలుపెట్టాక వీళ్ళతో కనెక్షన్ తగ్గిపోయిందని చెప్పడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇప్పుడెందుకు చెప్పారన్నట్టు సునీల్ నారంగ్ సరదాగా ఎక్స్ ప్రెషన్ పెట్టడం కెమెరా దృష్టి దాటకుండా పోలేదు. అప్పుడు ఛాన్స్ మిస్సయినా వాళ్ళ పిల్లలతో సినిమా చేయడం ద్వారా థర్డ్ జనరేషన్ తోనూ తన అనుబంధాన్ని కొనసాగిస్తానని చెప్పడం చప్పట్లు అందుకుంది. ధనుష్ ని ప్రశంసలతో ముంచెత్తిన చిరంజీవి కుబేరలో దేవాగా ఇండియాలో ఏ నటుడు తనను సరితూగడని, నేషనల్ అవార్డు రావడం ఖాయమని, ఇస్తే వాటికి గౌరవంగా ఉంటుందని చెప్పడం ధనుష్ ని ఎమోషనల్ చేసింది. రష్మిక మందన్నని ఇంటర్నేషనల్ క్రష్ అని చెప్పడమే కాదు, సమీరాగా తన అమాయకత్వం చూడాలని ఉందిలో సౌందర్యని గుర్తు చేసిందని చెప్పడం ఒక్కసారిగా ఆమెను సంతోషంలో ముంచెత్తింది. తోట తరణితో అనుబంధాన్ని సరదాగా గుర్తు చేసుకున్న మెగాస్టార్ మొత్తానికి తనదైన చమక్కులు, ట్విస్టులతో కుబేర ఈవెంట్ కి ప్రత్యేక కళ తీసుకొచ్చిన మాట వాస్తవం.

# కండల వీరుడి వెనుక షాకింగ్ వ్యాధులు

స్టార్ హీరోలదేముంది వందల కోట్లు సంపాదిస్తారు, లగ్జరిగా ఉంటారని ఏదో అనేసుకుంటాం కానీ వాళ్ళూ సగటు మనుషులేనని గుర్తుకు వచ్చేలా చేసేది వ్యాధులే. ఎంత డబ్బున్నా వాటిని నయం చేసుకోలేని పరిస్థితి తలెత్తవచ్చు. కొన్ని ఎక్కువ సమయం తీసుకుంటాయి. బాలీవుడ్ కండల వీరుడు ప్రస్తుతం ఇదే స్టేజిలో ఉన్నాడు. ప్రాణాంతకం కాదు కానీ తను చెబుతున్న విషయాలు చూస్తే భయం కలగడం ఖాయం. ఇటీవలే ది గ్రేట్ ఇండియన్ కపిల్ శర్మ షోలో స్పెషల్ గెస్టుగా పాల్గొన్న సల్మాన్ తన ఆరోగ్యం గురించి మొదటిసారి సీరియస్ గా వివరించాడు. ఇప్పటిదాకా ఫ్యాన్స్ కు సైతం తెలియని విషయాలను బయటపెట్టాడు.ముఖంలో వచ్చే తీవ్రమైన నొప్పిని ట్రైజెమినల్ న్యూరల్జియా అంటారు. యాక్షన్ సన్నివేశాలు ఎక్కువగా చేసి దెబ్బలు తింటే దీని బారిన పడే ప్రమాదముంది. ఒంట్లో ఉన్న రక్తనాళాలు గడ్డకట్టడం కానీ లేదా ఒక అసాధారణ ఇబ్బంది ఎదురుకొనడం కానీ జరిగితే ఏవి మాల్ఫోర్మేషన్ గా వ్యవహరిస్తారు. శారీకర శ్రమ ఎక్కువైనప్పుడు ఇది వచ్చే ఛాన్స్ ఉంటుంది. మెదడు తరచుగా ఇబ్బంది పెడితే దాన్ని బ్రెయిన్ ఎన్యోరిజమ్ గా వ్యవహరిస్తారు. ఇవన్నీ సల్మాన్ ఖాన్ ఎదురుకుంటున్నాడు. తనను తాను రీ స్టార్ట్ చేసుకోవడానికి ఈ రంగంలో రాణించడానికి ఇలాంటి జబ్బులను దాటుకుంటానని నమ్మకం వ్యక్తం చేశాడు. గత కొన్నేళ్లుగా సల్మాన్ ఖాన్ ముఖ కావళికల్లో, డైలాగు డెలివరీలో తేడా స్పష్టంగా తెలుస్తోంది.ద

అందరూ మద్యం ఎక్కువగా సేవించడం వల్ల వచ్చిన ఇబ్బందేమో అనుకున్నారు కానీ అసలు కారణాలు బయట పడ్డాయిగా. ఇటీవలే సికందర్ రూపంలో భారీ డిజాస్టర్ అందుకున్న సల్మాన్ ఖాన్ కంబ్యాక్ కోసం అభిమానులు సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్నారు. భజరంగి భాయ్ జాన్, సుల్తాన్, ఏక్ ధా టైగర్ లాంటి బ్లాక్ బస్టర్లు కోరుతున్నారు. షారుఖ్ ఖాన్ బ్యాడ్ ఫామ్ నుంచి వచ్చేయగా సల్మాన్ ఒకడే పెండింగ్ లో ఉన్నాడు. కొత్త సినిమా కోసం కఠిన శిక్షణ, మేకోవర్ చేసుకుంటున్న కండల వీరుడు త్వరలో దాన్ని ప్రకటించబోతున్నాడు.

# ప్రిన్స్ నయా సినిమా షురూ..

ప్రిన్స్, సుహానా ముద్వాన్ హీరో, హీరోయిన్లుగా ఓ కొత్త సినిమా ప్రారంభమైంది. సునైనా, నెల్లూరు సుదర్శన్ ప్రధాన పాత్రలలో కుమార్ రవికంటి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ లైట్ స్టోర్మ్ సెల్లులోయిడ్స్ పై కుమార్ రవి కంటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కెఎల్ స్టూడియోలో జరిగిన పూజా కార్యక్రమాలకు సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై, చిత్ర బృందాన్ని అభినందించారు. ముహూర్తపు సన్నివేశానికి బేబీ దియ రవికంటి క్లాప్ కొట్టగా, సుమ రవికంటి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. బేబీ మాయ రవికంటి తొలిషాట్‌కి దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా కుమార్ రవి కంటి మాట్లాడుతూ,’జూన్, జూలై, ఆగస్ట్‌లో ఏకధాటిగా సినిమా చిత్రీకరణ జరుపుతాం. అలాగే విదేశాలలో సాంగ్స్ షూట్ చేస్తాం. ఇది అద్భుతమైన సాంకేతిక విలువలు కలిగిన చిత్రం. ఇన్వెస్టిగేటీవ్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం తెరకెక్కనుంది. అలాగే చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమా ప్రేక్షకులను అలరించనుంది’ అని అన్నారు. ఈ చిత్రానికి కెమెరా : జి.అమర్, మాటలు: భవాని ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్ : అర్జున్ సూరిశెట్టి.



# ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



వాజేడు (ప్రశ్న న్యూస్) ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చెరుకూరు ఉప కేంద్రంలో గల లక్ష్మీపురం, సీతానగరం గ్రామాలలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం డాక్టర్ రాహిల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ వైద్య శిబిరం నందు 40 మందికి వైద్య పరీక్షలు చేసి చికిత్స చేయడం జరిగినది ఇద్దరికీ జ్వరానికి పరీక్ష చేయడం జరిగినది ఎటువంటి మలేరియాగానీ ర్ధారణ కాలేదు వైద్య పరీక్షలు చేస్తున్న సమయంలో ఇద్దరికీ బీపీ ఉన్నట్లు నిర్ధారణ అయినది చికిత్స మొదలు పెట్టడం జరిగినది. బీపీ, షుగర్ తో బాధపడుతున్న బాధితులు వారికి నియంత్రణ లేకపోవడం వలన ఏటూరునాగారం రిఫర్ చేయడం జరిగినది. గ్రామంలోని ప్రజలకు ఏదైనా తీవ్రమైన ఆరోగ్య సమస్య తలెత్తిన లేక అస్వస్థకు గురైన పేరూరు ఆరోగ్య కేంద్రం వద్దకు వచ్చి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకొని చికిత్స తీసుకోగలరని తెలియజేశారు వాతావరణ మార్పులు వర్షాలు కురుస్తున్నందున తేమ వాతావరణ ఉన్నందున విష జ్వరాలు మరియు మలేరియా, డెంగ్యూ ,టైఫాయిడ్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున సురక్షితమైన నీటిని త్రాగవాలని, లేక కాచి చల్లార్చిన నీటిని త్రాగవలెనని తెలియజేశారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఆ నిల్వ ఉన్న నీటిలో దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని దోమతెరలు వాడాలని అలాగే కిటికీలకు తలుపులకు దోమలు ఇంట్లోకి రాకుండా మెస్సులు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ వేణుగోపాలకృష్ణ, తిరుపతి మరియు జయంతులాల్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా రెండోసారి కొండ దేవయ్య ఏకగ్రీవం హర్షణీయం

- కొండ దేవయ్య పటేల్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు
- బీసీ సాధికారత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లాధ్యక్షులు : పాలాస నరేందర్



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంలో కొండ దేవయ్య పటేల్ కు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ సంఘం తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మీ శ్రమ, సేవా స్ఫూర్తి, నాయకత్వాన్ని గుర్తించిన సంఘ సభ్యుల సంఘీభావమే ఈ ఏకగ్రీవ ఎన్నిక. మున్ముందు మీరు మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

## ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు

- టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్
- దాడికి గురైన డ్రైవర్‌కు పరామర్శ



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** ఆర్టీసీ ఉద్యోగుల పై దాడులకు పాల్పడితే ఎంతటి వారికైనా చట్టపరమైన చర్యలు తప్పవని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. పోలీస్ శాఖ సహకారంతో బాధ్యులపై రౌడీ షీట్స్ తెరుస్తామని ఆయన స్పష్టం చేశారు.దుండగుల చేతిలో దాడికి గురై తార్నాక ఆర్టీసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బండ్లగూడ డిపో డ్రైవర్ విద్యా సాగర్ ను వీసీ సజ్జనర్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితితో పాటు దాడి జరిగిన తీరును ఆయనను అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డ డ్రైవర్ కు టీజీఎస్ఆర్టీసీ పూర్తిగా అండగా ఉంటుందని, ఈ విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసా కల్పించారు.మెహదీపట్నం నుంచి ఎల్బీ నగర్ వెళ్తున్న రూట్ నంబర్ 300 ఆర్డినరీ బస్సు కింద బైక్ పడి ఒక గర్భిణి మృతి చెందారు. రోడ్డు పక్కన ఆగి ఉన్న కారు డోర్ ఒక్కసారిగా తెరవడంతో బైక్ అదుపు తప్పి బస్సు వెనుక టైర్ల కింద పడింది. అత్తాపూర్ పిల్లర్ నెంబర్ 198 వద్ద ఈ నెల 19న జరిగిందీ ప్రమాదం.ఈ రోడ్డు ప్రమాదంలో ఎలాంటి తప్పు లేకున్నా డ్రైవర్ విద్యా సాగర్ పై కొందరు విచక్షణరహితంగా దాడి చేశారు. అసభ్యపదజాలంతో దూషిస్తూ తీవ్రంగా కొట్టారు. విధులు ముగించుకుని ఇండ్లకు వెళ్తున్న ఆర్టీసీ కానిస్టేబుళ్లు భాస్కర్, ముఫకర్ అలీ లు డ్రైవర్ ను తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. అప్పటికే తీవ్ర గాయలవడంతో అక్కడి నుంచి తార్నాకలోని ఆర్టీసీ ఆస్పత్రికి డ్రైవర్ ను తరలించారు. ఈ ప్రమాదంలో తమ డ్రైవర్‌ది ఎలాంటి తప్పులేదని, ప్రజల మధ్య విధులు నిర్వర్తించే టీజీఎస్ఆర్టీసీ సిబ్బందిపై దాడి చేయడం బాధాకరమని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు.ఈ ఘటనపై ఆర్టీసీ అధికారుల పిర్యాదు మేరకు దుండగుల పై సైబరాబాద్ కమిషనరేట్ అత్తాపూర్ పోలీసులు బీఎన్ఎస్‌లోని 121(1), 126(2), 115(2) 352, 351(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారన్నారు. తమ సిబ్బంది ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే, మనోవేదనకు గురిచేసే ఇలాంటి దాడులను యాజమాన్యం ఏమాత్రం సహించబోదని, నిందితులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.

# ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా పౌరులు ఉద్యమించాలి

- సహజ వనరుల దోపిడీని అడ్డుకున్నందుకే మావోయిస్టులు, గిరిజనుల హత్యలు
- ఆపరేషన్ కగార్ ను ఆపాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఛలో రాజ్ భవన్ ముట్టడి,అరెస్ట్ చేసిన పోలీసులు:
- ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి




**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నదని, ఈ నరమేధ చర్యలు వెంటనే ఆపాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఖైరతాబాద్ చౌరస్తా నుండి రాజ్ భవన్ కు ర్యాలీగా వెళ్తున్న కార్యకర్తలను అడ్డుకుని,పోలీసులు అక్రమ అరెస్టు చేశారు.తోపులాటలో పలువురు నేతలకు గాయాలు అయ్యాయి. అరెస్ట్ చేసిన నేతలను పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ దండకారణ్యం తుపాకుల గర్జనతో దద్దరిల్లుతున్నదని, మావోయిస్టులతో పాటు గిరిజనుల నెత్తురు ఏరులై పారుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆరు నెలలుగా ఏకధాటిగా కొనసాగుతున్న కూంబింగ్ ఆదివాసీ గూడాలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నదని, చిన్న అలికిడి జరిగినా, బూట్లచప్పుడు వినిపించినా భయభ్రాంతులకు గురవుతున్న పరిస్థితి నెలకొందని. 'మావోయిస్టు రహిత భారత్' కోసమంటూ చేపట్టిన 'ఆపరేషన్ కగార్' నిజంగా నక్సల్ను నిర్మూ లించడం కోసమేనా? అదే నిజమైతే ఆదివాసులను అడవుల నుంచి తరిమేయడం దేనికి? యథేచ్ఛగా మానవ హక్కుల్ని ఉల్లంఘిస్తూ చేస్తున్న ఈ మారణ హోమం వెనుక ఉన్న ఉద్దేశమేంటి? ప్రజల్లో ఉద్భవిస్తున్న ఇలాంటి ప్రశ్నలకు కేంద్ర సర్కార్ సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఎందుకంటే, స్వాతంత్ర్యం వచ్చినప్పటి ప్రభుత్వాలెన్నో మారినా మునుపెన్నడూ లేని విధంగా దేశంలో రాజ్యహింస పెచ్చరిల్లిందని, దీనికి కారణాలేంటని లోతుగా పరిశీలిస్తే, అడవుల్లో మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాల్లో ఉన్న ఖనిజ నిక్షేపాలు. అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లకు అప్పనంగా అటవీ సంపదను దోచి పెట్టేందుకే ఈ నరమేధం. ఖనిజ' వేట అందులో భాగమేనని వారు ఉద్ఘాటించారు.ఛత్తీస్ గడ్ లో బొగ్గు, ఇనుము, సున్నపు రాయి, డోలమైట్, బాక్సైట్ నిక్షేపాలకు ప్రసిద్ధి. దేశంలో టిన్ ఖనిజాన్ని ఉత్పత్తి చేసే ఏకైక రాష్ట్రం ఇదేనన్నారు. లక్షల కోట్ల రూపాయల విలువైన ఖనిజ సంపదపై దేశ బడా కార్పొరేట్ల కన్నుపడిందని, అత్యున్నత స్థాయి గ్రేడ్ ఇనుప ఖనిజం (హెమటైట్) ను వారికి కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో కేంద్రం ఒప్పందం కూడా చేసుకుందని వారు తెలిపారు. ఈఏడాది జనవరిలో ఏడువేల ఎకరాల్లో నాలుగు పదమూడవ ఖనిజ బ్లాకుల వేలానికి సిద్ధమైందని, అయితే ఈ ఖనిజ తవ్వకాలతో ఎక్కువ నష్టం జరిగేది అక్కడ నివసించే ఆదివాసులకేనన్నారు. అడవివి, వారిని విడదీసి చూడలేమని,ఈ తెగలను మైదాన ప్రాంతాలకు తరలించేందుకు సర్కార్లు చేయని కుట్రలేదన్నారు. ఆపరేషన్ కగార్ అంశాన్ని దేశంలోని పౌరులు నిశితంగా అధ్యయనం చేయాలని తెర వెనుక జరుగుతున్న పరిణామాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని, దేశ సంపద ప్రజలందరికీ చెందాలే తప్ప బడా పెట్టుబడిదారీ కార్పొరేట్ లకు కాదని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని భారత రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 21 జీవించే హక్కును కాలరాస్తున్న నరేంద్రమోదీ విధానాలను మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకువెళ్తామని వారు తెపారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బిజ్జ శ్రీనివాసులు, టి. సత్య ప్రసాద్, పేరబోయిన మహేందర్, శ్రీమాన్,చేపూరి కొండల్, రాష్ట్ర సమితి సభ్యులు ఆర్. బాలక్రిష్ణ, చిలుక రాజ్ శ్రీను, సల్మాన్ బేగ్, శివ కుమార్, మహమూద్, మాజీద్, కొండూరి వెంకటేష్, అశోక్, బిచ్చల శ్రీనివాస్,హేమంత్, నయీమ్, అశోక్,వెంకటేష్, సురేష్, మధు, మధుకర్,శోభన్, వీరన్న, వెంకట్, రజనీకాంత్, నాగేశ్వరరావు, సంజయ్,వర్మ, గణేష్ లతో పాటు 30మంది పాల్గొన్నారు.అరెస్ట్ చేసిన ఏఐవైఎఫ్ నేతలను పరామర్శించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటీ. నర్సింహా ఆపరేషన్ కగార్ ను ఆపాలని ఏఐవైఎఫ్ చేపట్టిన రాజ్ భవన్ ముట్టడిలో అరెస్ట్ చేసిన నేతలను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,ఏఐవైఎఫ్ రాష్ట్ర నిర్మాణ బాధ్యులు ఈటీ. నర్సింహా పంజాగుట్ట పోలీస్ ఠాణాలో పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులు, గిరిజనులపై చేస్తున్న బూటకపు ఎన్కౌంటర్ లన్నీ ప్రభుత్వ హత్యలేనని వారు ఆరోపించారు. అరెస్ట్ చేసిన నేతలను బేషరతుగా విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

# డ్రగ్స్ మహమ్మరిని నిర్మూలిదం

- భావితరాలకు మంచి భవిష్యత్తుని అందిద్దాం: జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే
- డ్రగ్స్ నిర్మూలనకోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి
- ప్రతి విద్యార్థి, యువత యాంటీ డ్రగ్ సోల్జర్ మారాలి

**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** మాదకద్రవ్యాల దుర్వినియోగం-అక్రమ రవాణా అవగహన వారోత్సవాల సందర్భంగా డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు,యువత/విద్యార్థులతో కలసి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు నిర్వహించిన 2కే రన్. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనకోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై డ్రగ్స్ మహమ్మరిని నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్తు అందిద్దామని పిలుపునిచ్చారు. యువత గంజాయి లాంటి మత్తుపదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని,చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు నడుచుకోవాలని తెలిపారు.ప్రతి విద్యార్థి,యువత యాంటీ డ్రగ్ సోల్జర్ గా మారి మాధకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. సమాజంలో మాదక ద్రవ్యాలు సమూలంగా నిర్మూలించటలో యువత,ప్రజలు పోలీసువారికి సహకరించుటలో కీలక పాత్ర పోషించాలని కోరారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం-అక్రమ రవాణా అవగహన వారోత్సవాలలో భాగంగా జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మాధకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై పెద్దఎత్తున కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు,యువతకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఐ యాం ఆంటీ డ్రగ్ సోల్జర్ అని ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద ఫొటోస్ దిగిన విద్యార్థులు,యువత అధికారులు.అనంతరం ర్యాలీ కి వచ్చిన విద్యార్థులతో నేను మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీలక భాగ్యస్వామి అవుతానని, డ్రగ్స్ వాడటం వలన కలిగే దుష్పరిమానాల గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండి




నాతోపాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మిన, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తానని, డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తానని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. గంజాయి లాంటి మత్తుపదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని తెలంగాణ స్టేట్ యాంటీ నార్కోటిక్ బ్యూరో నెంబర్ 8712671111 కి లేదా డయల్100 లేదా మీ పరిధిలో ఉన్న పోలీస్ వారికి సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుదన్నారు. ఈకార్యక్రమంలో సి.ఐ లు మొగిలి, నాగేశ్వరరావు, నటేష్,మధుకర్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ రవి,ఆర్.ఐ లు మధుకర్, రమేష్, ఎస్.ఐ లు కిరణ్ కుమార్, రామ్మోహన్, శ్రీకాంత్, లక్ష్మణ్, శ్రీనివాస్, ఆర్.ఎస్.ఐ రాజు, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజావాణితో సమస్యల పరిష్కారం

### - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

- మొత్తం 261 దరఖాస్తుల రాక



**సిరిసిల్ల( ప్రశ్న న్యూస్)** ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సమావేశ మందిరంలోని ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ప్రజావాణికి మొత్తం 261 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 106, హౌసింగ్ శాఖకు 53, డీఆర్డీఓకు 34,జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి 14, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు 12, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా విద్యాధికారికి ఐదు చొప్పున, జిల్లా వ్యవసాయ అధికారికి నాలుగు, సెస్ కార్యాలయం, మున్సిపల్ కమిషనర్ వేములవాడకు మూడు చొప్పున,ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్, ఎస్పీ కార్యాలయం, ఎస్సీ కార్పొరేషన్, అటవీశాఖ, జిల్లా పౌరసరఫరాల శాఖ, ఎంపీడీఓ గంభీరావుపేట, జీఎం ఇండస్ట్రీస్, జిల్లా వైద్యాధికారి, వేములవాడ రాజన్న ఆలయ ఈఓకు రెండు చొప్పున, ఎంపీడీఓ ముస్తాబాద్ కు ఒక దరఖాస్తు వచ్చింది.కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దర్శవాలి గుట్ట పైన అక్రమ కట్టడాలు నిలిపివేయాలని తహశీల్దార్ కి వినతిపత్రం అందించిన భాజపా శ్రేణులు



ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్) మండలంలోని సింగారం గ్రామంలో దర్శావలి గుట్ట పైన, సమీప ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను పూర్తి స్థాయిలో విచారణ జరిపిన వాటిని తొలగించి కట్టడాలు నిర్మించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రేపాక రామచంద్ర రెడ్డి,సీనియర్ నాయకులు పొన్నాల తిరుపతిరెడ్డి, కంచర్ల పరుశరాములు, పారి పల్లి సంజీవరెడ్డి, కమ్మరి ఆంజనేయులు, బందారపు లక్ష్మారెడ్డి, బోనాల సాయి, పర్శరాములు, నంది నరేష్, దయాకర్ రెడ్డి, రంజిత్, అనూష్ యాదవ్, సోము, చరణ్, బాలకృష్ణ, ప్రవీణ్, నరేష్, శాగ లక్ష్మణ్, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నెంబర్ కావాలా నాయనా

# మామూళ్లు ఇవ్వాలిగా

- అన్నీ ఉన్న ఇంటి నెంబర్ తీసుకోవాలంటే ప్రత్యక్ష నరకమే
- నాగారం మున్సిపాలిటీలో లంచాలు ఇస్తేనే చేస్తామంటున్న అధికారులు
- మున్సిపాలిటీ కార్యాలయంలో అవినీతి అక్రమాలు రాజ్యమేలుతున్న






**నాగారం (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం లేనిదే ఒక్క పని కూడా కావడం లేదు అన్ని కరెక్ట్ గా ఉన్న లంచం ఇస్తేనే చేస్తాం లేకుంటే చెయ్యం అంటూ అధికారులు తెగేసి చెబుతున్నారు. నాగారం మునిసిపల్ పరిధిలో ఇంటి నెంబర్ తీసుకోవాలంటే సామాన్య ప్రజలకు చుక్కలు చూపిస్తు లంచం ఇస్తేనే ఇంటి నెంబర్ ఇస్తా అంటున్న మేనేజర్ సురేష్ రెడ్డి అవినీతిపై ప్రజలు బాటంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాగారం మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న బిల్ కలెక్టర్స్ పెద్ద తలనొప్పిగా మారిన వైనం, ఇల్లు కట్టు కోవడం ఈ రోజుల్లో ఇలాంటి అధికారులతో పెద్ద తలనొప్పిగా మారింది అన్ని పత్రాలు సమర్పించిన ఏదో ఒక సాకుతో సామాన్య ప్రజలను బిల్ కలెక్టర్స్, మేనేజర్ సురేష్ రెడ్డి ఇబ్బందులకు గురి చేస్తూ ప్రజల నుండి కావలసిన డబ్బులు దండుకుందామని, ప్రభుత్వంకు కట్టవలసిన డబ్బులు కాకుండ డబ్బులు ఇస్తేనే ఇంటి నెంబర్ ఇవ్వడం జరుగుతుందని తెగేసి చెబుతున్న అధికారులు అని ఇంటి యాజమాన్యం ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పెద్దలు ఎన్ని ఆదేశాలు ఇచ్చిన అధికారులు పనితీరులో ఎలాంటి మార్పులు రావడం లేదని రెండు నెలల క్రితం ఇదే ఆఫీస్ లో ఏ సి బి అధికారులు దాడులు చేసి నాగారం మునిసిపల్ లో ఇంజనీరింగ్ విభాగంలో ముగ్గురు అధికారులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న అధికారులలో మార్పులు, ఎలాంటి భయం లేకుండా విచ్చలవిడిగా లంచాలు ఇవ్వండి అంటూ స్థానిక ప్రజలను తీవ్ర ఇబ్బదులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు ఇవ్వాలన్న రోజులు గడిపిస్తూ ఆలస్యం చేస్తూ ప్రభుత్వంకు రావలసిన ఆదాయం రాకుండా రోజులు గడుపుతున్నారని ఉన్నతాధికారులు అందించి ఇలా లంచాల కోసమే ఉద్యోగాలు చేసే అవినీతి అధికారులను సస్పెండ్ చేయాలని లేదా ఏసీబీ అధికారులు దాడులు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పారంపర్య వైద్య మహా సంఘం ప్రథమ వార్షికోత్సవానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఆహ్వానం

- తప్పకుండా వస్తానని హామీ ఇచ్చిన మంత్రి
- వనమూలికా వైద్యమును మరింత విస్తరించి ప్రజలకు తక్కువ ధరకే వైద్యం చేయాలని సూచన



హైదరాబాద్(ప్రశ్న న్యూస్)పారంపర్య వైద్య మహా సంఘం ప్రథమ వార్షికోత్సవం జూలై 4, 5, 6 తేదీలలో యాదగిరిగుట్టలో జరుపుటకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని సోమవారం నాడు సంఘం తరఫున హైదరాబాద్ లో తన కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి వస్తానని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది. వనమూలిక వైద్యమును మరింత విస్తరించి ప్రజలకు మంచి వైద్యం అందించడంతోపాటు జీవన విధానంను నేర్పించాలని భవిష్యత్తులో ప్రమాదకర అనారోగ్యాలు రాకుండా అరికట్టే బాధ్యత వనమూలికా వైద్యులకు ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పండిట్ శ్రీనివాస్ గురూజీ, యాత్రి మహర్షి, దుర్గారాణి పాల్గొన్నారు.

# హుండీ బాధ్యత ఎవరిది.?

- హుండీ లెక్కింపు బాధ్యతల అధికారులను తప్పించే ప్రయత్నమా.?
- హుండీ బ్యాగులు ఉన్నావని ఈవోకు ఎందుకు లెక్కింపు అధికారులు తెలుపలేదు





**శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)** చిన్న ఉద్యోగిదా.? హుండీ లెక్కింపు అధికారులు మరిచిపోయారా.? ఉండి లెక్కింపు అధికారులను కూడా మర్చిపోయారా? నిర్లక్ష్యం చేశారా.? చంద్రావతి కళ్యాణ మండపంలో జరిగిన హుండీ లెక్కింపు ఏ అధికారులపై చర్యలు తీసుకోవాలి.? చంద్రావతి కళ్యాణ మండపంలో మరిచిపోయారా.? పక్కకు పెట్టారా.? నిర్లక్ష్యం చేశారా? అనే పదాలు ఎవరికి వర్తిస్తాయి? 360 డిగ్రీల గల కెమెరాల్లో గమనించకపోవడం ఈ అధికారుల బాధ్యత కాదా.? అంటే హుండీ లెక్కింపు జరిగిన రోజు ఉన్న అధికారులకు బాధ్యత లేదా.? చంద్రావతి కళ్యాణమండపంలో మర్చిపోయినటువంటి నిర్లక్ష్యం, పక్కకు పెట్టినటువంటి అధికారులకి దేనికి ఎటువంటి సంబంధం కానీ ఎటువంటి బాధ్యత అనేది లేదా.? అసలు వీటి గురించి చెప్పాల్సిన బాధ్యత ఎవరిది అదే రోజు హుండీ బాధ్యతాధికారి నిర్వాణాధికారికి ఎందుకు సమాచారం అందజేయలేదు.? 27వ తారీకు ఉండవలసిన బ్యాగు క్యాషియర్ రూమ్ లో 28వ తారీకు లేదు మళ్లీ 29 30 31 తదితర తారీకు తేదీల్లో ఎలా వచ్చాయి.? హుండీలో వెళ్లవలసిన ముడుపులు మళ్లీ క్యాషియర్ రూమ్ లోకి ఎలా వచ్చాయి.? మరి వీటికి సంబంధించిన బాధ్యత ఎవరిది.? హుండీ బాధ్యతాధికారి కార్యనిర్వాణా అధికారి దగ్గర ఏమైనా పర్మిషన్ తీసుకున్నారా.? హుండీకి సంబంధించిన నాణ్యాలు సంచులో క్యాషియర్ రూంలో భద్రపరుస్తున్నాను అనేసి. చంద్రావతి కళ్యాణమండపం సీసీ కెమెరాలు, బ్యాగేజి స్కానర్ తో గల టెక్నాలజీ ఏమైనా కెమెరా లో ఉన్నాయా.? అవి చంద్రావతి కళ్యాణమండపంలో నాణ్యాలు ,పైసలు, అని ఎలా ధ్రువీకరించారు.? ఒక చిన్న ఉద్యోగి హుండీకి సంబంధించిన బ్యాగుల గురించి ఉండి బాధ్యతాధికారికి సమాచారము అందించకుండా ఉంటాడా.? సమాచారం అందించాడు అంటే.? సమాచార అందించాడు అంటే సమాచారం అందించే విషయంలో ఒక చిన్న ఉద్యోగికి ఆ బ్యాగులో ఏముంది అని చూస్తేనే కానీ తెలియదు, అయితే ఆ బ్యాగులో చూడకముందే ఇందులో 50 పైసలు కూడా ఉండాలి కదా అనే కన్ఫర్మేషన్ ముందుగానే హుండీ బాధ్యత గల ఉండి అధికారికి ఎలా తెలిసింది.? మర్చిపోయామని చెప్పుకుంటున్న బ్యాగుల్లో అసలు ఇందులో 50 పైసలు ఉంటాయి అని ఎలా తెలుపగలిగారు ఉండి బాధ్యత అధికారి.? ఇలా అధికారులకు అన్ని తెలిసే హుండీ సంచులను పక్కకు పెట్టారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి ఈ హుండీ గోల్మాల్ ప్రయత్నంలో అసలు అధికారులపై సిబిసిఐ చే విచారణ చేపించి ఎందుకు ఏమిటి ఎలా అనే అసలైన అధికారులపై చర్యలు తీసుకోవాలని మేడిగ సుష్మిత డిమాండ్ చేశారు.

## యుద్ధం మీరు మొదలు పెట్టొచ్చు..

# ముగించేది మేమే

- ట్రంప్‌కు ఇరాన్ హెచ్చరిక



**టెహ్రాన్ (ప్రశ్న న్యూస్)** అమెరికా.. ఇరాన్ అణు స్థావరాలపై దాడులు చేయడంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. అమెరికా తమపై నేరుగా దాడులకు పాల్పడినందున ప్రతీకార చర్యలు తప్పవని ఇరాన్ సైన్యం సోమవారం హెచ్చరించింది. ఇరాన్ మిలిటరీ సెంట్రల్ కమాండ్ ప్రతినిధి ఇబ్రహీం జుల్ఫఘారీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "ఓ జూదగాడివైన ట్రంప్, ఈ యుద్ధాన్ని నువ్వు ప్రారంభించవచ్చు, కానీ ముగించేది మాత్రం మేమే" అని ఆయన హెచ్చరించారు. ఈ సంఘర్షణలో అమెరికా ప్రత్యక్షంగా పాల్గొనడం వల్ల ఇరాన్ సాయుధ బలగాల చట్టబద్ధమైన లక్ష్యాల పరిధి పెరిగిందని స్పష్టం చేశారు.ఇటీవల అమెరికా, ఇరాన్‌లోని మూడు కీలక అణు కేంద్రాలపై వైమానిక దాడులు జరిపిన విషయం తెలిసిందే. ఫోర్డోలోని భూగర్భ యురేనియం శుద్ధి కేంద్రంతో పాటు ఇస్ఫహాన్, నతాంజ్‌లలోని అణు కేంద్రాలపై ఈ దాడులు జరిగాయి. ఈ దాడులతో టెహ్రాన్ అణు సామర్థ్యాలను పూర్తిగా నిర్మూలించామని ట్రంప్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఇరాన్ నుంచి ఈ హెచ్చరికలు వెలువడ్డాయి. ఇరాన్ అత్యున్నత నాయకుడు అయతొల్లా అలీ ఖమేనీ కూడా స్పందిస్తూ, జూన్ 13న ఇజ్రాయెల్ ప్రారంభించిన బాంబు దాడుల పరంపరను ఒక పెద్ద తప్పిదంగా అభివర్ణించారు. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో, వివాదం మరింత విస్తృతమైన ప్రాంతీయ యుద్ధంగా మారవచ్చనే ఆందోళనలతో సోమవారం ఉదయం ట్రేడింగ్‌లో చమురు ధరలు నాలుగు శాతానికి పైగా పెరిగాయి. ప్రపంచ చమురు ఉత్పత్తిలో ఐదో వంతు రవాణా అయ్యే కీలకమైన హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయకుండా నిరోధించడానికి చైనా సహాయం చేయాలని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కోరారు.

# కాంట్రాక్టర్ నుంచి లంచం డిమాండ్

## - ఏసీబీకి చిక్కిన జిహెచ్ఎంసీ ఏఈ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టేందుకు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఎన్ని దాడులు చేస్తున్నా కొందరు ఉద్యోగుల తీరులో ఏ మాత్రం మార్పు రావడం లేదు. ఉద్యోగం ప్రమాదంలో పడుతుందని తెలిసినా నైతిక విలువలను విస్మరించి ఇటీవల ప్రభుత్వ ఉద్యోగులు చాలామంది భారీగా లంచాలకు పాల్పడుతూనే ఉన్నారు. తాజాగా హైదరాబాద్‌లోని అంబర్‌పేట్ జీహెచ్ఎంసీ (గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) కార్యాలయంలో జరిగిన ఒక సంఘటన దీనిని మరోసారి రుజువు చేసింది. ఒక ప్రభుత్వ అధికారిణి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడింది. దీనికి సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే అంబర్‌పేట్ జీహెచ్ఎంసీలో అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ)గా మనీషా పనిచేస్తోంది. ఒక కాంట్రాక్టర్ తన బిల్లుల మంజూరు కోసం మనీషాను సంప్రదించాడు. ఆ బిల్లులను మంజూరు చేయడానికి మనీషా లంచం డిమాండ్ చేసింది. ఇప్పటికే కాంట్రాక్టర్ ఆమెకు రూ.5,000 చెల్లించాడు. ఒప్పందం ప్రకారం అదనంగా మరో రూ.15,000 ఇవ్వాలని మనీషా డిమాండ్ చేయడంతో బాధితుడైన కాంట్రాక్టర్ ఈ విషయాన్ని ఏసీబీ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాడు. ఏసీబీ అధికారులు బాధితుని ఫిర్యాదును స్వీకరించిన వెంటనే ప్రణాళిక రూపొందించారు. అనుకున్న విధంగానే జీహెచ్ఎంసీ కార్యాలయంపై నిఘా ఉంచి, లంచం తీసుకుంటున్న సమయంలోనే మనీషాను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆమె లంచం తీసుకుంటున్న దృశ్యాలు, ఆడియో ఆధారాలు ఏసీబీకి లభించాయి. అనంతరం మనీషాపై కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. ఇటీవల తెలంగాణలో ఏసీబీ అధికారులు అవినీతి నిర్మూలనకు నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రజలు కూడా ఏ ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసినా వెనుకాడకుండా ఫిర్యాదు చేయాలని ఏసీబీ అధికారులు కోరుతున్నారు. ఇందుకు టోల్ ఫ్రీ నంబర్ 1064, వాట్సాప్, ఇతర సోషల్ మీడియాలు కూడా అందుబాటులో ఉన్నాయి. ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఏసీబీ హామీ ఇస్తుంది. అవినీతి అనేది సమాజ అభివృద్ధికి పెద్ద అవరోధం. ఇది ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రజలకు దూరం చేయడమే కాకుండా పారదర్శకతను దెబ్బతీస్తుంది. ఏఈ మనీషా అరెస్ట్, ప్రభుత్వ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని నైతిక విలువలకు కట్టుబడి ఉండాలని ఒక హెచ్చరికగా నిలుస్తుంది. తెలంగాణ ప్రభుత్వం అవినీతిరహిత పాలనను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్న నేపథ్యంలో ఇలాంటి కేసుల్లో కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది. ఈ ఘటనపై మరింత లోతైన దర్యాప్తు జరిపి, అవినీతికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇది ప్రభుత్వ కార్యాలయాల్లో జవాబుదారీతనాన్ని పెంపొందిస్తుంది.(

## రాజ్యసభకు వెళుతున్నారనే

# ప్రచారంపై కేజ్రీవాల్ స్పందన

- రాజ్యసభ స్థానంపై పార్టీ కమిటీదే తుది నిర్ణయమని వెల్లడి



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** తాను రాజ్యసభకు వెళుతున్నట్లు వస్తున్న వార్తలపై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. అటువంటిదేమీ లేదని, తాను పెద్దల సభకు వెళ్లడం లేదని ఆయన తేల్చి చెప్పారు. పంజాబ్‌లోని లుధియానా పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యుడు సంజీవ్ అరోడా గెలుపొందారు. దీంతో ఆయన తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తే, ఆ ఖాళీ అయ్యే స్థానం నుంచి కేజ్రీవాల్ రాజ్యసభలో అడుగుపెడతారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఖాళీ అయ్యే రాజ్యసభ సీటుకు ఎవరు పోటీ చేయాలనేది పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ నిర్ణయిస్తుందని ఆయన తెలిపారు.

### గుజరాత్ ప్రజల చూపు మావైపే!

గుజరాత్‌లోని విశావదర్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ఆమ్ ఆద్మీ పార్టీ విజయం సాధించడం పట్ల కేజ్రీవాల్ హర్షం వ్యక్తం చేశారు. గుజరాత్ ప్రజలు బీజేపీ పాలనతో విసిగిపోయారని, ఇప్పుడు వారంతా తమ పార్టీ వైపు చూస్తున్నారని ఆయన అన్నారు. గుజరాత్‌లో రెండు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా, విశావదర్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి, మరో స్థానంలో బీజేపీ అభ్యర్థి విజయం సాధించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, పంజాబ్, గుజరాత్ ఎన్నికల్లో తమ పార్టీని ఓడించడానికి బీజేపీ, కాంగ్రెస్ కలిసి పోటీ చేసినా ప్రజలు వారిని తిరస్కరించారని ఆరోపించారు. లుధియానా పశ్చిమ స్థానంలో ఆమ్ ఆద్మీ పార్టీని గెలిపించడం ద్వారా పంజాబ్ ప్రజలు తమ ప్రభుత్వ పనితీరుకు మద్దతు తెలిపారని ఆయన అన్నారు. గుజరాత్‌లో బీజేపీ, ఆమ్ ఆద్మీ పార్టీ మధ్యే ప్రధాన పోటీ ఉందని, కాంగ్రెస్ పార్టీ బీజేపీకి కీలుబొమ్మగా మారిందని కేజ్రీవాల్ ఆరోపించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588